ANDHRA JYOTI VIJAYAWADA Regd No. H/VJ 37

123075

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones 74212 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 14
సంచిక 195

విజయవాడ, జనవరి 17, 1974 గురువారం

4 పేజీలు
18 పైసలు

స్కైలాబ్‌లో పడగాడ్పు

హ్యూస్టన్ సెంటర్, జనవరి 16. స్కైలాబ్ రోదసి ప్రయోగశాల వెలుపలి వైపున అపకేంద్ర భాగానికి ఎప్పుడు ఎండ తగులుతున్నది. అందుచేత దాంట్లో ప్రయాణం చేస్తున్న ముగ్గురు యాత్రికులు గెరాల్డ్ కార్, విలియం పాగ్, ఎడ్వర్డ్ గిబ్సన్‌లు పడిదెబ్బకు లోనౌతున్నారు. వారు నిన్న 78 డిగ్రీల వేడిమిలో పనిచేశారు. ఈ వాతావరణం నాటికి రోదసి నౌక లోపలి ఉష్ణోగ్రత 80 డిగ్రీలను మించిపోతుందని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. వచ్చే శుక్రవారం నాటికి రోదసి నౌక వెలుపలి భాగపు వేడిమి 300 డిగ్రీలకు పెరగవచ్చునని కూడా వారు అంచనా వేస్తున్నారు.

ముఖ్యప్రకటన — ది గుడివాడ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, నెం. 1482 యు. గుడివాడ

ఈ బ్యాంకులో చాలా సంవత్సరములుగా అనామతు ఖాతాలలో నిల్వయున్న మొత్తముల వివరములు తెలియచేయు పబ్లిక్ బ్యాంకు పనిచేయు వేళలలో బ్యాంకు కార్యదర్శిగారివద్ద మున్న వివరములు తెలుసుకొని తమకు రావలసిన పైకము ది. 29-6-74 వ తేదీలోగా తీసుకొనవిధమగు మహాజనసభ రెజల్యూషన్ నెం. 5/21.6.73 యు ప్రకారము ది. 30-6-74 వ తేదీన బ్యాంకు రిజర్వు ఫండునకు జమకట్టబడునని ఇందుమూలముగా తెలియ జేయుచున్నది. (బోర్డు అనుమతిన)

గుడివాడ. 7-1-74 — (సం) A. V. N. విశ్వనాథరావు, కార్యదర్శి.

రాష్ట్రంలో అనుకొన్నదానికంటె ఎక్కువగా ధాన్యం సేకరణ

మొదటి పంట తొలి రోజులలోనే మూడున్నర లక్షల టన్నుల కొనుగోలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 16 — ధాన్యం లెవీ సేకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొట్ట మొదటి సారిగా లక్ష్యాన్ని స్వల్పకాలంలో అధిగమించ గలిగింది.

రెండు పంటలకు ఆరు లక్షల టన్నులు మొత్తం లక్ష్యం కాగా, ఖరీఫ్ కాలంలో సేకరించవలసిన 3.5 లక్షల టన్నుల సేకరణ గత కొద్దిరోజులలోనే పూర్తయింది.

ఇప్పటివరకు ప్రతిసారి జనవరి మాసాంతానికి ప్రభుత్వం 50 వేల టన్నులకు మించి సేకరించలేకపోయేది. ఈ ఏడాది జనవరి మధ్యనాటికల్లా వసూళ్ళు, మామూలుకంటే ఎనిమిదిరెట్లు మించివుంటాయని తెలుస్తున్నది.

లక్ష్య సాధనద్వారా లభించిన ప్రోత్సాహంతో ఈ ఏడాది ఎన్ని లక్షల టన్నుల సేకరించగలమన్న అంశం పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు నిన్న ముఖ్యమంత్రితో జరిపిన సమావేశంలో చెల్లడించినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రం సేకరించిన ధాన్యంలో 50 శాతం ఇవ్వవలసిందిగా కేంద్రం కోరింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు లక్షల టన్నులకు తక్కువ గాకుండా ఇవ్వాలని కేంద్రం కోరింది. అయితే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు హామీ ఇవ్వలేదు.

ఈ ఏడాది ధాన్య సేకరణ లక్ష్యాలను సాధించడంలో చెప్పుకోదగిన పాత్ర వహించిన వ్యక్తి పౌర సరఫరాల కమిషనర్ శ్రీ ఇ. వి. రామిరెడ్డి.

మందు మందు ఎటువంటి పరిస్థితినైనా తట్టుకొనగలనని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ధైర్యంగా వుంది.

1967-68 లో 6.8 లక్షల టన్నులు రాష్ట్రంలో వసూలుచేసి, 3.3 లక్షలటన్నులు కేంద్రానికి ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సంవత్సరానికి కేవలం లక్ష టన్నులకు కొద్దిగా పెచ్చు మాత్రమే ఇవ్వగలుగుతున్నది.

అయితే 1970-71 సంవత్సరంలో ధాన్యం వసూళ్ళు 2.01.361 టన్నులు పైగా పెరుగుతూ ఎగుమతి చేశాం.

అదే సంవత్సరం మిల్లర్లు అధికారంగా, పర్మిట్లు లేకుండా పెద్దమొత్తంలో ఎగుమతులు చేశారు.

దాని దుష్ప్రభావంవల్ల 1971 సంవత్సరం మొదటి తేదీన, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల నుంచి బియ్యం సరఫరా చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరవలసి వచ్చింది. చివరకు రాష్ట్రంలోని సంక్షోభాన్ని తట్టుకునేందుకు ఇతర రాష్ట్రాలనుంచి 80 వేల టన్నుల బియ్యం దిగుమతి చేసుకొనవలసివచ్చింది.

వాస్తవ కార్యక్రమాలను రైస్ మిల్లర్ల నుంచి పరాధీనాలు చేయడానికి ముఖ్యమంత్రి జరిపారంగా ప్రకటించడంతో. ఈ ఏడాది రాష్ట్రం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనబోదని, ముఖ్యంగా 1971 లోకసభ మధ్యంతరం ఎన్నికలనాటి పరిస్థితులను ఎదుర్కొనబోదని అధికారవర్గాలు భావిస్తున్నాయి.

లోకం తీరు

"విజయవాడలో ఒకరోజునే రోడ్డు ప్రమాదాలలో అయిదు గురు మరణించారట !"

"రోడ్డు ప్రమాదాల నివారణ శాఖ అని ప్రత్యేకంగా ఒక మంత్రిని వేస్తే బాగుంటుందేమో !"

అక్రమ సాగు నేరానికి పెనాల్టీలపై రాయితీలు

రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16 — అక్రమ సాగుచేసినవారికి పడించే పెనాల్టీలలో కొన్ని రాయితీలు ఇవ్వాలని రాష్ట్ర మంత్రి వర్గం నేడు నిర్ణయించింది.

మంత్రివర్గ సమావేశం అనంతరం ఈ నిర్ణయం ప్రకటిస్తూ కొన్ని తరగతుల క్రింద పెనాల్టీలను రద్దుచేస్తామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చెప్పారు.

అక్రమ సాగువల్ల ఆ ప్రాంతాలకి నీటి సరఫరాకు తగిన సంప్రదింపులను పెంచడానికి పెనాల్టీలు రద్దు చేస్తామని మిగిలిన సంప్రదాయలో పెనాల్టీని. మామూలు నీటి రేటుకు రెట్టింపు మూడు రెట్లకు తగ్గిస్తాయి.

గత సంవత్సరం జూన్ నెలాఖరు వరకు విధించిన పెనాల్టీలకు మాత్రమే ఈ రాయితీలు వర్తిస్తాయని ముఖ్యమంత్రి చెప్పారు. అయితే ఒకటో రెండు ఈ ఏడాది మార్చి నెలాఖరులోగా చెల్లించాలన్న షరతుకు అంగీకరించినవారికే ఈ పెనాల్టీల రద్దు జరుగుతుందని ఆయన చెప్పారు.

మార్చి నెలాఖరులోగా చెల్లించే భూమి శిస్తు బకాయిలకు వడ్డీ వుండబోదని ముఖ్యమంత్రి తెలియజేశారు. ఋణాల బకాయిలు చెల్లించేవారికికూడా ఇటువంటి సడుపాయం కల్పిస్తారని ఆయన చెప్పారు.

ప్రత్యేకాంధ్ర ఉద్యమం సందర్భంగా సమ్మెచేసి గెజిటెడ్ అధికారులు ఎనికి గైర్‌హాజరైన కాలాన్ని వెనువెంటనే పరిగణించాలనికూడా మంత్రివర్గం నిర్ణయించింది.

సహకారరంగం కాకుండా ఇతరులవారికి కూడా మరమగ్గాలు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు.

సమగ్ర పంపిణీతో ఉత్పత్తి పెంపుదల

దాక్షిణ్య నిర్మూలనకు ప్రధాని ఇందిర సూచన

దాదా జనవరి 16 — సమగ్ర పంపిణీ వ్యవస్థతో కూడిన ఉత్పత్తి పెంపుదలవల్ల మాత్రమే దేశంలో దారిద్ర్యం తొలగిపోగలదని ప్రధాని ఇందిరా నేడు దేశ ప్రజలను హెచ్చరించారు.

ప్రభుత్వరంగంలో 40 కోట్ల వ్యయంతో నిర్మింపబడుతున్న దాల సిమెంట్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తూ ఇదొక ప్రాంతంలో దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి ఆ ప్రాంతంలో భారీ పరిశ్రమలను నెలకొల్పడం మాత్రమే దారి అని అన్నారు.

ఒక ప్రాంతంలో దారిద్ర్యాన్ని ఆ ప్రాంతం ప్రజల ఆర్థికాభివృద్ధి కృషిలో పాలుపంచడం వల్ల తొలగించవచ్చునని ప్రధాని మాదిరి చెప్పారు.

స్వతంత్రంగా జీవనోపాధికల్పించుకొనే ఉత్సాహాన్ని తెచ్చుకొనాలని, ప్రభుత్వంపై పూర్తిగా ఆధారపడే పురాతనమైన దృక్పథాన్ని విడనాడవలసిందిని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

ఆమెతోపాటు ముఖ్యమంత్రి శ్రీ కసు బ్రహ్మానంద రెడ్డి, యువజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నాగా యలనరసింహారావు పాల్గొన్నారు.

పరిశ్రమల శాఖలో పరిశోధనా విభాగం

యువకుల శక్తిసామర్థ్యాల వినియోగానికి

రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ బసిరెడ్డి సూచన

హైదరాబాద్, జనవరి 16 — రాష్ట్రంలోని యువకుల ప్రత్యేకప్రతిభాపాటవాలను వినియోగించుకొనడానికై పరిశ్రమల శాఖ రెండు కిలోమీటర్లలో పరిశోధన విభాగాన్ని నెలకొల్పాలని రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి శ్రీ పి. బసిరెడ్డి సూచించారు.

ఆయన నిన్న రాత్రి ఇక్కడ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో స్వయం ఉపాధికల్పన పథకం శాఖకు ప్రారంభోత్సవం చేస్తూ ఇప్పటివరకు జపాన్ నుంచి దిగుమతి చేసుకొంటున్న ఒక విధమైన యంత్రాన్ని ఇంజనీరింగ్ కంపెనీ టూల్స్ కర్మాగారంలో ఒక డిప్లొమా హోల్డర్ నిర్మించాడని ప్రకటించారు.

"మన యువకులలో అపారమైన ప్రజ్ఞా విశేషాలు వున్నాయి. వాటిని వినియోగించుకొనడానికి సత్వరమే చర్యలు గైకొనాలి" అని ఆయన పరిశ్రమల శాఖాధికారులను ఉద్దేశించి అన్నారు.

పథకం పరిశ్రమలశాఖ డైరెక్టర్ శ్రీ పి. ఎస్. కృష్ణన్ అధ్యక్షత వహించారు.

తెలాసనట్టుగా, విశాఖపట్టణంలో రాక్-ఫాస్ఫేట్ గనులు లభించాయని. వాటిని సద్వినియోగం చేసికొంటే రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన అన్నారు.

యూరప్ భద్రత

35 దేశాల ప్రతినిధుల సమావేశం

జనీవా, జనవరి 16 — యూరప్ భద్రత, సహకారంపై 35 దేశాల సమావేశం నిన్న ఇక్కడి తిరిగి ప్రారంభమయింది.

వచ్చే నెలలో అమెరికా, కెనడా, 33 యూరప్ దేశాలకు చెందిన 500 మంది ప్రతినిధులు యూరప్ భద్రతను గురించి సుదీర్ఘమైన చర్చలు ప్రారంభించవచ్చు.

వైద్య కళాశాలల అడ్మిషన్ల వ్యవహారంపై దర్యాప్తు

సీనియర్ ఐ. ఎ. ఎస్. అధికారి నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16 — వైద్య, ఆరోగ్య శాఖల డైరెక్టర్ డా. చేసి. బుగ్గా పేర్కొంటూ ఫోర్జరీ చేసిన లేఖ నకిలీ అని ఆధారంగా వైద్య కళాశాలలలో ప్రవేశం కల్పించేటట్టు చేస్తున్న వ్యవహారంపై దర్యాప్తుకు ఒక సీనియర్ ఐ. ఎ. ఎస్. అధికారిని నియమించారు.

నేటి సాయంత్రం అత్యవసరంగా జరిగిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా అధికారులు ఆ విధానాలను వివరించారు. ఆ కథ పద్ధతిలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు టోకెన్ లేటర్లు ఇవ్వడం జరిగిందని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు చెప్పారు.

ఈ నెల 15 లోపల ఆరోగ్య సమీక్ష చేయనున్న ఆరోగ్య, వైద్యశాఖల డైరెక్టర్ డాక్టర్ ఎమ్. పాండు, ఉద్యోగ నియమనాలు వర్తించవలసిన ఇతరులు నెలవు కోసం మామూలు ఎడ్లలో దరఖాస్తు చేశారని ప్రభుత్వం నెలవు మంజూరు చేసిందని ఆయన వివరించారు.

వైద్యశాఖ డైరెక్టర్ ఎదివరి వైద్య సిబ్బంది అడ్మిషన్ల సమయంలో సమర్థులే అధికారికి అప్పగించడం మంచిదని ప్రభుత్వం భావించిందని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా వైద్య విద్య రాష్ట్రపరిధిలోనున్న ఆరోగ్య డైరెక్టర్ డాక్టర్ రామచంద్రరావును నెలవు పెట్టవలసిందిగా కోరడం జరిగిందని మంత్రి వివరించారు.

కొత్త డైరెక్టర్ నియామకాన్ని రేపు ప్రకటిస్తారు. మరి తం వైద్యశాఖలను త్వరలో పునర్వ్యవస్థీకరించనున్నామని మంత్రి చెప్పారు.

అణుశక్తి, సౌరశక్తి వినియోగం

ఇంధనం కొరత నివారణకు

ప్రొఫెసర్ బి.ఎస్.రావు సూచన

హైదరాబాద్, జనవరి 16 — సౌరశక్తి, అణుశక్తి ఉపయోగించుకోవడంలో మానవునికి శక్తి సామర్థ్యాలపై నే ప్రపంచం వ్యాప్తంగావున్న పారిశ్రామిక ఇంధనం సమస్యకు పరిష్కారం లభిస్తుంది సౌరశక్తి, అణుశక్తి వినియోగంపైనే ప్రస్తుతం వున్న పారిశ్రామిక సంక్షోభం మరికొన్ని కోట్ల సంవత్సరాలవరకు కలుగకపోవుట ది.

ఆంధ్ర యూనివర్సిటీ భూభౌతికశాస్త్ర ప్రధానాధిపతి (ప్రొఫెసర్ సుందరరామారావు నే డిక్కడ ప్రిన్స్‌మెకరంకా ఉపన్యాసంలో ప్రకటించారు ఈ ఉపన్యాసాన్ని ఇండియన్ జియోఫిజికల్ యూనియన్ ఏర్పాటు చేసింది

"అయితే పరిశ్రమల అభివృద్ధికి పరిమితి వాటికి కాపలసిన ఇంధనం కొరతలో నిర్వహించలేదు. అవధులుగల భూగోళంలో తగినంత సెలవు. వస్తువంతయినదానికి పరిమితులు వుండవలసిన పరిశ్రమల అభివృద్ధికి పరిమితి ఎదురైంది."

వీహార్‌లో చలిగాడ్పులకు 204 మంది మరణం

పాట్నా, జనవరి 16 — బీహార్‌లో చలిగాడ్పులవల్ల సంభవించినవారిసంఖ్య 204 కు పెరిగింది. పాలాము, హజారీబాగ్ లలో మరి నలుగురు మంది తలెత్తిలేవల్ల దుర్మరణం చెందినట్టు నిన్న ఇక్కడికి వార్తలు అందాయి.

రష్యా రక్షణ మంత్రితో అడ్మిరల్ కోహి చర్చలు

మాస్కో, జనవరి 16 — భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ కోహి నిన్న సోవియట్ రక్షణ మంత్రి ఆండ్రీ గ్రెచ్‌కోను కలుసుకొన్నారు.

మరికొన్ని చోట్ల ఎల్.ఐ.సి. కార్యాలయాల స్థాపన

—బందరు డివిజనల్ అధికారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 16 — వచ్చే సంవత్సరం ఆదోనిలోగాదెంలో, మరొక జీవిత బీమా కార్యాలయాన్ని విజయవాడలో ప్రారంభించనున్నట్టు డివిజనల్ మేనేజర్ శ్రీ ఎస్. టి. రాజా నేటి ఉదయం ఇక్కడి గాంధీనగర్‌లో డైరెక్టు ఏజంట్ల ప్రాంతి కార్యాలయానికి ప్రారంభోత్సవంచేస్తూ తెలియజేశారు.

మచిలీపట్నం డివిజన్ గత సంవత్సరంలో అంధ్రోద్యమం ఉధృతంగా సాగుతున్నా, మూడు కోట్ల రూపాయల ప్రీమియం వసూలుచేసినట్టు దీనం మొత్తం మీద తమ ప్రాంతి రెండవ స్థానాన్ని అక్రమించినట్టు అయిన తెలియజేశారు.

ఈ సంవత్సరం 65 కోట్ల రూపాయల కొత్త వ్యాపారాన్ని తమ ప్రాంతి సమకూర్చి గలదని. అందులో ఇప్పటికే 65కోట్లరూపాయల వ్యాపారాన్ని సమకూర్చడం జరిగిందని అయిన పేర్కొన్నారు.

ప్రాంతీయ సహకారాధికారి సంయుక్త సభ్యుడు శ్రీ బి. ఎస్. రాజు సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, జీవితబీమా సంస్థ రాష్ట్రానికి చేసిన సేవ వంటిదని. అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను అందిచేస్తున్నదని అన్నారు.

లోకల్ మేనేజర్ శ్రీ యం. వి. సుబ్బారావు స్వాగతం చెప్పారు.

అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ శ్రీ వై. వి. సుబ్బారావు థ్రెంక్స్ ఏజంటు శ్రీయాసిన్ దీనికు ప్రాంతికి మంచి వ్యాపారాన్ని సమకూర్చగలరని అన్నారు.

ఏజెంట్లు శ్రీ కొత్త మాధవరావు, శ్రీ పి. పుట్టుకూదినిరావు, శ్రీ యం. వెంకటేశ్వరరావు, శ్రీ నాగేశ్వరరావు పాల్గొనగా ప్రాంతి కార్యాలయం ప్రారంభోత్సవ సమయంలో అక్షలక్షల రూపాయల విలువైన పాలసీలను ఎడుర్కొనబోదని. ముఖ్యంగా 1971 లోకసభ మధ్యంతరం ఎన్నికలనాటి పరిస్థితులను ఎదుర్కొనబోదని అధికారవర్గాలు భావిస్తున్నాయి.

మచిలీపట్నంలో సూతన భవనం

మచిలీపట్నంలో హిందూ కాలేజీకి ఎనిమిదిగా సుమారు అయిదు ఎకరాల స్థలంలో 38 లక్షల రూపాయల వ్యయంతో అధునాతన సౌకర్యాలతో మూడు అంతస్థుల డివిజనల్ కార్యాలయాన్ని నిర్మించారు.

ఈ కార్యాలయంలో అనుపమంగల మంది ఉద్యోగులు పనిచేయడానికి అవకాశం కల్పించారు. దీనికి త్వరలో ప్రారంభోత్సవం జరుగనున్నది.

మచిలీపట్నం డివిజన్‌లో గత సంవత్సరం 59 కోట్ల రూపాయల వ్యాపారాన్ని సమకూర్చారు. 67 వేల పాలసీలు కలవు ఇప్పటికి అరు లక్షల పాలసీలను పంపిణీ చేశారు. గత సంవత్సరంకంటె ఈ సంవత్సరం 40 శాతం వ్యాపారాన్ని ఇప్పటికి చేశారు.

సూయెజ్ కాల్వకు 32 కిలోమీటర్లు తూర్పుగా ఉపసంహరణ

ప్రస్తుతపు రాజీ పథకంకింద ఇజ్రాయెల్ సమ్మతి

ఈజిప్టు నాయకులతో తిగిరి కిసింజర్ చర్చలు

అస్వాన్, జనవరి 16 — ప్రస్తుత పథకం కింద సూయెజ్ కాల్వకు తూర్పుగా 32 కిలోమీటర్ల దూరానికి ఇజ్రాయెల్ సైన్యం ఉపసంహరణను ఇజ్రాయెల్, ఈజిప్టు మధ్య అంగీకారం కుదిరినట్టు ఇక్కడి తెలియవచ్చింది.

ఈజిప్టు ప్రభుత్వ నాయకులతో సంప్రతింపులకు నేడు అమెరికా విదేశాంగ మంత్రి కిసింజర్ ఇక్కడకు వస్తున్నట్టు ఈజిప్టు ప్రకటన తెలిపారు.

భారీ అయుధాల తగ్గింపు, ఇలు అంశాలపై ఇంకా అంగీకారం కుదురవలసివుంటుందని తెలుస్తున్నది

సీనాయ్ రంగంలో సూయెజ్ సింపుగాకు ఎట్టిమంగా ఇజ్రాయెల్ ఆగ్రహాలు ఎక్కువ వుండాలన్న అంశంపై కూడా ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయి.

ఉభయపక్షాల సైన్యాలను వేరుచేయడానికి ఎంతకాలం పడుతుందనే అంశం గురించి కూడా చర్చలు జరుగుతున్నాయి.

26 రోజులలో ఈ పథకం అమలు జరగాలని ఈజిప్టు కోరుతున్నది. అయితే ఇజ్రాయెల్ రెండు నెలల గడువును కోరుతున్నట్టు తెలుస్తున్నది.

కిసింజర్‌కు నిక్సన్ ఆదేశం

పశ్చిమాసియా ఒప్పందం కుదిరేవరకు వుండవలసిందని

జెరూసలెం, జనవరి 16 — ఇజ్రాయెల్-ఈజిప్టు సైన్యం ఉపసంహరణపై ఇజ్రాయెల్, ఈజిప్టులమధ్య ఒప్పందం కుదిరేవరకు పశ్చిమాసియాలోనే వుండవలసిందిగా అమెరికన్ విదేశాంగ మంత్రి కిసింజర్‌ను ప్రెసిడెంట్ నిక్సన్ ఆదేశించారు.

అవసరమైతే మాస్కోకూడా వెళ్ళి వుండవలసిందిగా అమెరికన్ ప్రెసిడెంట్ నిక్సన్ విదేశాంగ మంత్రి కిసింజర్‌ను ఆదేశించారు.

జర్మనీ, రష్యాల మధ్య దీర్ఘకాలిక ఒప్పందం

బాన్, జనవరి 16 — రష్యా విద్యుచ్ఛక్తి పట్టుయిక్ ఇనుముగా తక్కువ ధరతో ఇస్తామని పశ్చిమ జర్మనీ సమకూర్చే ఒప్పందం ప్రకారం ఇరువైపులా సమకూర్చే ఒప్పందం ఇరువైపులా సమకూర్చే ఒప్పందం ఇరువైపులా సమకూర్చే ఒప్పందం చేశారు.

ఈ ఒప్పందంపై నవ్వే బుధవారం నాడు పంతకాలు జరగవచ్చు.

జంటనగరాలలో భారీ ఎత్తున కిరోసిన్ పంపిణీ

పౌర సరఫరాలశాఖకు ముఖ్యమంత్రి ఆదేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16 — మార్కెట్‌లో కిరోసిన్ అయిల్ సరఫరాను అధికంచేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించినట్టు తెలుస్తున్నది

సరిగ్గా కిరోసిన్ అయిల్ లభించడం లేదని పౌరులుచేసిన విజ్ఞప్తులు ఎన్నివచ్చినంగా గత శుక్రవారం జరిగిన ఎత్తిన గోష్ఠిలో ఎన్నికలు మెరుగుపరచడానికి కొలుకు కిటీలు కృషి చేయాలనని ఆయన ఎత్తికల వారికి తెలియజేశారు.

ముఖ్యమంత్రి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారుల కృషి ఎలిటంగా ఇంతకుముందు ఆయిల్ కంపెనీ గత 24 గంటలలో పెద్ద ఎత్తున కిరోసిన్ సరఫరా చేసింది.

జంటనగరాల అవసరాలను రెండింతలు కిరోసిన్ సరఫరా చేసి తద్వారా ధరలను తగ్గించి, బ్లాక్ మార్కెటింగ్ నిరోధించవలసినట్లు అధికారులు తెలియజేశారు.

జంటనగరాలకు వంద కిలోలీటర్ కిరోసిన్ అవసరం కాగా, ఇండియన్ అయిల్ కంపెనీ 200 కిలోలీటర్ కిరోసిన్ పంపిణీ చేసినట్టు తెలుస్తున్నది

ఆంధ్రలోని జనపనార మిల్లు కార్మికులు

సమ్మెకు సిద్ధం

కలకత్తా, జనవరి 16 — ఆంధ్రప్రదేశ్‌లోని ఎనిమిదిమంది జనపనార మిల్లులలో 9000 మంది కార్మికులు రేపటినుంచి సరఫరికనమెలో చేరుతారని ఎ ఐ టి. యు సి ప్రకటించారు

జనవరి 7 కార్మికులు 2 00 000 మంది ఎన్నికలబెంగాల్, బీహార్, యు పి లలో సమ్మె చేస్తున్నారు

కత్తి వ్యతిరేక వారోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16 — జనవరి 19 నుంచి 21 వ తేదీవరకు గుంటూరులో కత్తి వ్యతిరేక వారోత్సవాలు జరుగుతాయి. కత్తి పక్కనే గురించి ప్రజలకు వివరించే సమిత్తం ఈ సందర్భంగా ఊరేగింపు సభలు సదస్సులు ఏర్పాటుచేస్తారు

మాజీ మంత్రి శ్రీ కె ప్రకాశరెడ్డి అధ్యక్షతన సమావేశమైన కత్తి వ్యతిరేక ప్రచార కమిటీ ఈ వారోత్సవ ఒక నిర్ణయాన్ని గైకొన్నది.

బొంబాయి, జనవరి 16 — మహారాష్ట్రలో జరిగిన అన్ని ఉపఎన్నికలలోను కాంగ్రెసు ఓడిపోవడం దృష్ట్యా ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ రాజీనామాచేయాలని సోషలిస్టు నాయకులు శ్రీ మధుదండావతే, శ్రీ జి. జి. పరీక్‌లు కోరారు.

ఈ ఉపఎన్నికల ఎలితాలు కాంగ్రెసుపై ప్రజల అవిశ్వాసానికి నిదర్శనమని అన్నారు.

ఆరోగ్యశాఖ డైరెక్టర్ పదవి

డాక్టర్ ఎన్.ఆర్.వి. స్వామి నియామకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16 — వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ ఎన్. ఆర్. వి. స్వామి నియామక ఉత్తర్వులు రేపు జారీ కానున్నాయి. దీనితో ఉన్నతస్థాయిలో కొందరు డాక్టర్ల బదిలీలు జరుగనున్నాయని ఆశించడం జరుగుతున్నది.

ఈ క్రమంలో నగరంలో మూడు ప్రధాన ఆస్పత్రులు ఉస్మానియా గాంధీ కోఠీలోని ఆస్పత్రులు సూపరింటెండెంట్లను బదిలీ చేయవచ్చన్నట్టు కూడా తెలుస్తున్నది.

ఇటీవలే గాంధీ హాస్పిటల్‌కు బదిలీ చేయబడిన డాక్టర్ శాంతి నారాయణ మాదురిని అయన సీనియారిటీ దృష్ట్యా తిరిగి అయనను డాక్టర్ ఎన్. ఆర్ వి స్వామి స్థానంలో ఉస్మానియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా నియమించే యోచనలు వున్నాయి

ఉస్మానియా మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రామచంద్రరావు గాంధీ హాస్పిటల్ సూపరింటెండెంట్‌గా నియమించబడగలరని అనుకొంటున్నారు.

డాక్టర్ వెంకటరావును డాక్టర్ రామచంద్రరావు స్థానంలో ఉస్మానియా మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్‌గా నియమిస్తారని భావిస్తున్నారు

నగరంలోకెల్లా పెద్దదయిన పిల్లల వైద్యశాల నిలోఫర్ హాస్పిటల్ సూపరింటెండెంటు డాక్టరు వై. వి రెడ్డికి కూడా బదిలీ చేస్తారని భావిస్తున్నారు

మరో కొన్ని సిద్ధ ప్రయత్నాలు కూడా జరుగగలవని అనుకొంటున్నారు.

లెవీకి అనుగుణంగా ఎరువుల సరఫరా

ప్రతిపాదన పరిశీలించడానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 16 — లెవీ ధాన్యానికి అనుగుణంగా రైతులకు సరఫరా చేసే ఎరువుల పరిమాణాన్ని నిర్ణయించవచ్చునా అన్న అంశాన్ని పరిశీలించి నివేదిక సమర్పించడానికి. ఉపముఖ్యమంత్రి శ్రీ టి. వి. విశ్వనాథం, సహకారశాఖ నీటి వనరుల శాఖ మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు రవాణా శాఖమంత్రి శ్రీ యం. పోచారం సమ్మిళితంగా ఒక ఉపసంఘాన్ని రాష్ట్ర మంత్రివర్గం నేడు ఏర్పాటు చేసింది.

ఇటువంటి పనిత పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో వుండేది. ఈ పద్ధతి ప్రకారం ప్రతి రైతు ప్రమాణాలకు కొంత ధాన్యం అప్పుగిచ్చాలి

వర్షమెండక పంట్రుతింపుల సంఘాల చొరవ రాష్ట్రప్రభుత్వంలోని ప్రతి శాఖ సంప్రతింపుల సంఘాలు వుంటాయని ఇవి ఆ శాఖల పని సమీక్షించి మెరుగుపరచడానికి తోడ్పడతాయని ఆయన చెప్పారు

ప్రతి సంఘంలో 15 మంది లెజిస్లేటర్లు వుంటారు.

హరిజనులను, ఇతర వెనుకబడిన వారిని హింసించి ఇబ్బందిపెడితే వారిపై ప్రభుత్వం తీవ్రమైన చర్యలు గైకొంటుందని ఆయన స్పష్టంచేశారు.

హరిజనులు ఇతర వెనుకబడిన వారిపై ఇబ్బందులను పరిశీలించి అవసరమైన చర్యలు గైకొనడానికి స్పెషలిస్టులతో ఒక ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పుతున్నట్టు

నిర్యాణం

పేనెమురి వెంకట్రామన్న

(వెల్వాడు మునసబు) వెల్వాడు

ది. 8-1-74 మంగళవారం రెండ్లదాటుజామున అకస్మాత్తుగా స్వర్గస్థులయినారని అశేష బంధుమిత్రులకు తెలియచేయుటకు విచారిస్తున్నాము

పెద్దకర్మ ది. 20-1-74 అదివారం వెల్వాడులో మా స్వగృహమందు జరుపబడును.

జనం : 5-11-1910
మరణం : 8-1-1974

వసంతరాయుడు (మునసబు)

వెంకాయి (కోడలు), సుందరమ్మ (కూతురు), పద్మావతి (మనుమరాలు)

గటిగంటి వీరనారాయణరావు (అల్లుడు)

1974 జనవరి 17 గురువారం	1971 జనవరి 18 శుక్రవారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర పుష్య బు॥ దశమి. తె॥ 6.29 వరకు తె॥ 5.21 వర్జ్యం: ఉ॥ 10.03 నుంచి 11.44 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర పుష్య బు॥ ఏకాదశి పూర్తి అహోరాత్ర. వర్జ్యం: ఉ॥ 9.58 నుంచి 11.21 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

కాంగ్రెస్ పరాజయాలు

ఏవో కొన్ని ఉప ఎన్నికల ఫలితాలను బట్టి మొత్తం దేశంలో రాజకీయ పరిస్థితిని అంచనా వేయజూడడం సబబుకాదు అయినా, ఇటీవలి ఉప ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కు తీవ్రాందోళనకరం కాగలవనడంలో సందేహం లేదు.

తమిళనాడులోని దిండిగల్, బీహార్‌లోని బంకా, గుజరాత్‌లోని అహమ్మదాబాదు, నబర్‌కాంత ఉపఎన్నికలలో ఓటమి తర్వాత మొన్న మహారాష్ట్రలోని మరిరెండు లోకసభ స్థానాలకు—మధ్యబొంబాయి, రామ్‌టెక్ స్థానాలకు—జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెసు ఓడిపోయింది. ఇవి కాక, రెండు అసెంబ్లీ నియోజకవర్గాలలో—సంగోలా, సవంత్‌వాడి స్థానాలకు—జరిగిన ఉపఎన్నికలలో కూడా కాంగ్రెసు పరాజయం పొందింది.

ముఖ్యంగా మధ్యబొంబాయి లోకసభ స్థానంలో పొందిన ఓటమి కాంగ్రెసుకు ఎంతైనా బాధాకరమైన పరిణామం. ఒకప్పుడు అది కమ్యూనిస్టు పార్టీకి చెందిన స్థానం కాని 1971లో దాన్ని కాంగ్రెసు చేజిక్కించుకొన్నది. తిరిగి ఇప్పుడు అది కమ్యూనిస్టు పార్టీకి లభించడమేకాక, కాంగ్రెసుకు మూడవ స్థానం మాత్రమే దక్కింది.

కమ్యూనిస్టు పార్టీ గెలిచినా, ఇంత మాత్రాన మధ్యబొంబాయిలో ఆ పార్టీ ప్రాబల్యం పెరిగిన దనడానికి వీలు లేదు. కాంగ్రెసు ప్రాబల్యం తగ్గినదని, దానివల్ల ప్రజలు వైముఖ్యం ప్రదర్శించారని మాత్రమే అనుకోవాలి. మొత్తం ఓట్లలో నూటికి 38వంతులు మాత్రమే పోలైనవన్నది బట్టి కూడా ఈ ఉప ఎన్నికపట్ల ప్రజల తూష్ణీంభావం వెల్లడిఅవుతున్నది.

ఈ పరిస్థితికి కారణా లేమిటో కాంగ్రెసు ఆత్మసంశోధన చేసుకోవలసి వున్నది. మధ్యబొంబాయిలోనే కాదు, ఇటీవల జరిగిన పెక్కు ఉపఎన్నికలలో తన ఓటమికి కారణాలేమిటో కాంగ్రెసు ఆత్మసంశోధన చేసుకోవలసివున్నది.

ప్రజల జీవన పరిస్థితులు నానాటికి తీసికట్టుకావడం కాంగ్రెసు ఓటమికి ప్రథమ కారణమనడం కాదనడానికి వీలు లేని ప్రత్యక్ష సత్యం. దేశం మొత్తంమీదనే నిత్యావసర వస్తువుల కొరత, ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్య మొదలైనవి ప్రజలలో నిరాశా నిస్పృహలకు కారణాలవుతున్నాయి. కాగా, బొంబాయివంటి మహానగరాలలో ఈ సమస్యలు మరింత వికృతరూపంలో తాండవిస్తున్నాయి. ఇటీవలి బంద్ విజయవంతం కావడం ఇందు కొక నిదర్శనం. గుజరాత్‌లో జరుగుతున్న ఆందోళనలు మరొక నిదర్శనం. ఈవిషయాన్ని అంగీకరించకపోవడం ఆత్మసంశోధన కాక, ఆత్మవంచన మాత్రమే కాగలదు. లేకపోతే, 1971లో పెద్ద మెజారిటీతో లభించిన మధ్యబొంబాయి స్థానాన్ని ఇప్పుడు కాంగ్రెసు కోల్పోవడం జరిగివుండేది కాదు.

పోతే, మధ్య బొంబాయి స్థానంలో కాంగ్రెసు ఓటమికి మరొక కారణం లేదు శివసేనతో పొత్తు కుదుర్చుకొనడమే కావచ్చు. తాను ఇంతకాలంగా అభివృద్ధినిరోధకమైన పార్టీగా నిరసిస్తున్న శివసేనతో కాంగ్రెసు ఏ విధంగా పొత్తుపెట్టుకోగలిగింతో తెలియదు. పైగా, కాంగ్రెసు తన అభ్యర్థిగా నిలబెట్టిన వ్యక్తి శివసేన స్థాపకులలో ఒక డట. శివసేన అభిమానుల ఓట్లను ఆశించే ఈ పొత్తును పెట్టుకునివుంటే, బహుశా శివసేన వ్యతిరేకుల ఓట్లను మొత్తంగా కాంగ్రెసు కోల్పోయి వుండాలి.

ఏమైనా, మధ్యబొంబాయి, తదితర స్థానాలలో పొందిన పరాజయాలు కాంగ్రెసుకు రసవిప్పుగా పనిచేయగలదనే ఆశించాలి. శ్రీ ఎస్. డి. శర్మ పేర్కొన్నట్టు, ఈ ఉపఎన్నికల ఫలితాలు కాంగ్రెసు మౌలిక విధానాలపట్ల ప్రజల వైముఖ్యాన్ని సూచిస్తున్నదనడం సరికాకపోవచ్చు. కాంగ్రెసు మౌలిక విధానాలపట్ల వైముఖ్యమే వుంటె గ్రిందటి ఎన్నికలలో అది అంత అఖండ విజయాన్ని సాధించి వుండేది కాదు. అయితే, ఈ విధానాల ఆచరణలో అధికారపక్షం విఫలమవుతున్న విషయాన్ని కాదనడానికి బాగా వీలు చేటు.

ఎల్. ఐ. సి. ఉద్యోగుల వేతనాల సమస్య

చర్చలలో ప్రతిష్టంభన ఇంకా తొలగని స్థితి

న్యూఢిల్లీ, జనవరి 16— సంపాదనకు అయ్యే కొద్ది రూపాయలు వ్యయంకాగల మేరకు జీతాలు పెంచగలిగిన్న తమ ప్రతిపాదన మంచి పరిష్కారం పైభరి మారేదే లేదని. అయితే ఎలాపాదిక ఎటిలో సర్దుబాట్లు గురించి ఆలోచించగలమని జీవితోమా సంస్థ మేనేజ్‌మెంటు స్పష్టం చేసినదని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

కనీస కొలతి నెలలుగా మేనేజ్‌మెంటుకు చెసిన విజ్ఞప్తుల ఉద్యోగుల ప్రతినిధులు కేంద్ర కార్మిక మంత్రికి తెలియజేస్తున్నారని ఆ వరలు వివరించాయి.

వివాదం పరిష్కారం కావడానికి ప్రధాన ప్రతిబంధకం ఉద్యోగుల సంఘాల మధ్య విభేదాలు కారణం ఈ విభేదాల వల్లనే ఎటువంటి రాజీకి సంభాలు సమ్మతించడం లేదు.

శ్రీ రఘునాథరెడ్డి ప్రతిపాదన

సంస్థలో సామాన్య పరిస్థితి పునరుద్ధరించే సమస్యను ఉద్యోగుల కొర్కెలపై సంప్రతింపులకు వేదికచాలంటూ కార్మిక మంత్రి శ్రీ రఘునాథరెడ్డి చేసిన ప్రతిపాదనను పరిశీలించడానికి వ్యవధి కావాలని సంస్థ చైర్మన్ శ్రీ పూరి కోరినట్టు తెలుస్తున్నది.

ఎయిర్‌లైన్స్‌లో విధులకు ముగ్గురు యూనియన్ నాయకుల హాజరు

న్యూఢిల్లీ, జనవరి 16— ఎయిర్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్‌కు చెందిన ముగ్గురు ప్రముఖ కార్యవర్గం సభ్యులు దుబాయ్ పర్యటనకు బొంగింతడంలో యూఎస్‌ఎస్‌ఆర్‌లో సహకరించగలమని వ్యక్తిగత హామీలు ఇచ్చి నేడు విధులకు హాజరయ్యారు.

శ్రీ ఉత్తమ్ సింగ్ యూనియన్ అధ్యక్షుడు. శ్రీ ఎస్. ఎం. శర్మ ఉప కార్యదర్శి, శ్రీ ఎస్ ఎస్ శర్మ ఢిల్లీ ప్రాంతం కార్యదర్శి హామీ పత్రాలపై సంతకాలు చేశారు.

పంచాయతీరాజ్ సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు

మంత్రి సూచనకు హర్షం

హైదరాబాద్, జనవరి 16— పంచాయతీరాజ్ సెంటర్ అధికారుల ఎదుటకు ప్రత్యక్ష ఎన్నికలు జరగాలన్న మంత్రి శ్రీ బి రామారావు సూచనపట్ల ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మంత్రి హర్షం ప్రకటించింది.

మంత్రి అధ్యక్షుడు శ్రీ ఎన్ యురిరావు రాసిన ఒక ప్రకటనలోనూ గ్రామ సర్పంచ్, సమితి అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు జరగాలని మండలి చాలకాలం నుంచి కోరుతున్న దన్నారు

ఈ సమస్యపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునుంటుందని శ్రీ వెంకటరావు శ్రీ సరసింహం కమిటీలు సిఫారసులను అమలు పరుస్తుందన్న ఆశాభావాన్ని శ్రీ రావు వ్యక్తం చేశారు.

మధ్య బొంబాయిలో బాష్పవాయు ప్రయోగం

బొంబాయి, జనవరి 15— మధ్య బొంబాయిలో అల్లరి మూకలను చెదరగొట్టడానికి పోలీసులు నేటి రాత్రి బాష్పవాయువు ప్రయోగించారు. మధ్య బొంబాయినుంచి లోకసభకు శ్రీమతి రోజా దేశపాండే ఎన్నికైన సందర్భంలో జరిగిన బహిరంగసభ నుంచి ప్రజలు తిరిగి వస్తుండగా వారిపై కొంతమంది పోకిరీలు దుర్వచనాలతో ఈ అల్లరి జరిగింది.

అంతకుముందు గెలిచిన పార్టీవారు ఊరేగింపులు జరుపుతుండగా దుండగులు రాళ్ళు రువ్వడంలో పోలీసులు జోక్యం చేసుకొన్నట్టు తెలుస్తున్నది

రాష్ట్రంలో మరి మూడు వేల ఆర్. టి. సి. బస్సుల అవసరం

నిజామాబాద్‌లో మంత్రి శ్రీ చౌక్కారావు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నిజామాబాద్, జనవరి 16— ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు మొన్న ఇక్కడికు వచ్చారు. మంత్రిని పిర్యాదులు ఉరేగించారు.

మంత్రి స్థానిక ఆర్. టి. సి బస్సు డిపోను సందర్శించారు డివిజనల్ కంట్రోలరు శ్రీ పి. కె అంజూస్ మంత్రికి స్వాగతం ఎరికారు.

నిజామాబాద్ నుంచి పడికల్ గ్రామానికి అమరాద్, మదనపల్లి గ్రామాల ద్వారా వేసిన కొత్త బస్సు సర్వీసును మంత్రి ప్రారంభోత్సవం చేశారు

బస్సు డిపోవద్దజరిగిన సభలో ఆర్.టి.సి. డిస్ట్రిక్టు మేనేజరు శ్రీ జె కె గోపాల్ రవాణా మంత్రికి స్వాగతం పలుకుతూ జిల్లాలో ఆర్. టి. సి ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. నిజామాబాద్ బస్సు డిపో ఆదాయం రోజు కొకటి పెరుగుతున్నదని. ప్రతిరోజు దు 26 నుంచి 30 వేల వరకు ఆదాయం వస్తున్నదని. ఆయ్యాడు. బోధన్ ఎదురాలో నాలుగున్నర ఎకరాల స్థలాన్ని ఉచితం ఇచ్చిన కారణాన శాశ్వత బస్సుస్టాండును నిర్మించగల్గామని. శనివారం నాలుగు కొత్త బస్సులు వచ్చాయని, మరి ఎన కొత్తబస్సులు రాగలవని వివరించారు.

కార్మికుల యూనియన్ డిపో ప్రతినిధి శ్రీ శంకర్ మంత్రికి వినతి పత్రాన్ని అందించారు

ఆంధ్ర రాష్ట్రంలోని మూడు వందల బస్సు సర్వీసులను ఆలయం చేయబోతున్నారని. డిపో ఆదాయాలను ప్రయాణీకులను కలుగచేయవలసిన పరుపాయాలను ఎలాగో సంబంధించినది. రవాణా సంస్థలన్నింటిని జాతీయం చేయడంవల్ల బాలమందికి ఉద్యోగాలు లభించగలవని మంత్రి శ్రీ చొక్కారావు తెలిపారు.

ప్రస్తుతం వున్న మూడు వేల బస్సులతోపు మరి మూడు వేల బస్సుల అవసరం వున్నదని బస్సుల హాస్పిటల్ కొరతవల్ల కొత్త బస్సుల నిర్మాణ కార్యక్రమం ముందుకు సాగడంలేదని ఆయన తెలియజేశారు.

కార్మికులు డాక్టరు వి. చక్రధర రావు, శ్రీ ఎం. నారాయణరెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కె ఎస్. లా రెడ్డి కూడా సభలో ఉపన్యసించారు.

ఎగ్జిబిషన్ ముగింపు

నిజామాబాద్, జనవరి 16— గత 40 రోజులనుంచి నిజామాబాద్ పట్టణంలో విజయవంతంగా నడపిన ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ నిన్నటితో ముగింపు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

కార్మికులు, ఎగ్జిబిషన్ మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు డాక్టరు వి. చక్రధర రావు, కమిటీ సభ్యులు మంత్రికి స్వాగతం ఎలికారు

జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ కె. ఆర్. రాజారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. రామగోపాలరెడ్డి, శాసనసభ్యులు శ్రీ ఎం. నారాయణరెడ్డి సభలో ప్రసంగించారు.

ఎగ్జిబిషన్ మేనేజింగ్ కమిటీ తరపున కార్యదర్శి శ్రీ విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. ఉస్మాని వందనసమర్పణతో కార్యక్రమం ముగిసినది.

కాలనీకి ప్రారంభోత్సవం

నిజామాబాద్, జనవరి 16— నిజామాబాద్ తాలూకా మాకలూరు శివారులో లంబాడీల కోసం ప్రత్యేకంగా నిర్మించిన హౌసింగ్ కాలనీ దుర్గానగరుకు మంత్రి శ్రీ చొక్కారావు ప్రారంభోత్సవం చేశారు. కాలనీలో ప్రస్తుతం 36 ఇండ్లు నిర్మించారు విటి కొనసం దు. 64 800 లను కేటాయించారు.

మాకలూరుగ్రామపంచాయతీ జరిగిన బహిరంగ సభకు జిల్లా అధ్యక్షుడు చెయిర్మన్ శ్రీ కె. ఆర్. రాజారెడ్డి అధ్యక్షత వహించారు. మాకలూరు పంచాయతీ సర్పంచ్ శ్రీ ఎస్. ఎస్. నారాయణ స్వాగతం పలికారు. శ్రీ లక్ష్మణరావు విజ్ఞాన ఎత్రాన్ని చదివారు

సభలో ఎం పి శ్రీ ఎం. రామగోపాల రెడ్డి, ఎం. ఎల్. ఎ శ్రీ ఎం నారాయణ రెడ్డి, ఎం ఎల్. సి. శ్రీ పి. లింగారెడ్డి, నిజామాబాద్ అధ్యక్షులు శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి ప్రసంగించారు.

ప్రముఖ కాంగ్రెసువాది మాగంటి సుబ్బారావు మృతి

బెంగుళూరు, జనవరి 16— ప్రముఖ కాంగ్రెసువాది శ్రీ మాగంటి సుబ్బారావు శనివారం 10 వ తేదీన బెంగుళూరులో మరణించారు. ఆయన వయసు 80 సంవత్సరాలు. ఆయనకు ఒక్క కుమార్తె. ఇద్దరు కుమారులు వున్నారు.

బెంగుళూరులోని పెద్ద సంస్థలలో ఆయన సర్వోన్నత సంబంధం వున్నది. ఆయన కొంతకాలంపాటు పి సి.సి. సభ్యుడుగా వున్నారు. బెంగుళూరులో దైవధ్యానం స్థాపించి అధ్యక్షుడుగా ఉన్నారు.

విద్య, క్రీడారంగాల అభివృద్ధికి ఆయన ఎనలేని కృషిచేశారు.

ఆయన అంత్యక్రియలకు పలువురు ప్రముఖులు హాజరై శ్రద్ధాంజలి ఘటించారు.

కర్ణాటక ప్రభుత్వం త్వరలో చెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయవలసి సంకల్పించినట్టు బెంగుళూరు వార్త.

జంటనగరాల వార్తలు

హైదరాబాద్, జనవరి 16— శ్రీ ఎం. లక్ష్మణం (ఎం.సి) తన్నీనరేగా ఏర్పాటైన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అధ్యక్షుడు బృందం దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. రైల్వే నిర్వహణ గురించి జనరల్ మేనేజర్ శ్రీ పి ఎన్ కౌల్‌తో, ఇతర శాఖల అధికారులతో చర్చలు జరిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో వచ్చిన, అందోళనల వల్ల నష్టం కలగకపోవడమేకాక, త్రిమైన ఆదాయం వచ్చినట్లు కూడా దక్షిణ మధ్య రైల్వేలు చెప్పుకగలిగినట్లు శ్రీ కౌల్ వివరించారు

సహాయక్ చిట్ చంద్ ప్రదర్శన వార్షికోత్సవం సందర్భంలో మొన్న హైదరాబాద్‌లో కొత్త భవనాన్ని ప్రారంభించారు. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ. వి రావు, డైరెక్టర్ శ్రీ ఎ. వి జగన్మోహనరావు అతిథులకు స్వాగతం చెప్పారు.

ప్రఖ్యాత నర్తకి శ్రీమతి సంధ్యా కిపాటి గ్రాహి మొన్న సాయంత్రం రవీంద్ర భారతిలో రెండు గంటలపాటు నృత్య ప్రదర్శన ఇచ్చింది. ది హాట్ ఇండియన్ కల్చరల్ అసోసియేషన్ వారు సంక్రాంతి సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ నృత్య ప్రదర్శనం ప్రేక్షకులను ముగ్ధులను చేసింది. ఆమె భరతనాట్యం నాట్యగ్రాహి గాత్రం. గురువు నేటి దరట్ మహాపాత్ర వ్యవధానం. విష్ణుమోహన్ నిశాలా నిర్వహించారు.

జంటనగరాలలోని టీచర్లకు బస్సు కన్సెషన్‌పై విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 16— జంట నగరాలు, ఎరిపరాలలోని టీచర్లకు బస్సు కన్సెషన్ సౌకర్యాన్ని కల్పించవలసిందని రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. బాలస్వామి, కానసమందలి సభ్యులు శ్రీయుతులు పి. పి. రాఘవాచారి, పి. రామప్రహ్మం, రవాణా శాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావుకు విజ్ఞప్తిచేశారు.

రాజధానిలో ఎక్సయిజు అధికారుల దాడులు

హైదరాబాదు, జనవరి 16— ఇన్స్పెక్టర్లు శ్రీ అజీముద్దీన్ ఖాన్ పదిన్ స్పెక్టర్లు మహ్మద్, మహమూద్ హుస్సేనులు అధ్యక్షుడు ఎక్సయిజు అధికారుల బృందం మొన్న కొచిలో. అక్రమాలు గూడా ప్రాంతాలలో దాడులు జరిపి. 60 లీటర్లు "గుడంబా"ను 500 లీటర్ల బెల్లపు మడ్డిని స్వాధీనం చేసుకున్నారు.

పారిశ్రామికంగా వెనుకబడిన సమితులు

ప్లానింగ్ కమిషన్ గుర్తించినట్టు ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16— రాష్ట్రంలో ఈ క్రింది సమితి ప్రాంతాలను పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలుగా వరిగణించడానికి ప్లానింగ్ కమిషన్ అంగీకరించినట్టు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడి చెప్పారు.

ఆ సమితులు ఇవి: మొత్తం శ్రీకాకుళం జిల్లా.

చిత్తూరుజిల్లా: చిత్తూరు బంగారుపాళెం, పులిచర్ల, పుత్తూరు, పుంగనూరు, కార్వేటినగరం, కుప్పం.

కడప: రాజంపేట, కోడూరు, సిద్దవటం, కమలాపురం, ప్రొద్దుటూరు, పులివెందల.

కర్నూలు: ఆదోని, కర్నూలు, నంద్యాల, ఎమిగనూరు.

ప్రకాశంజిల్లా: గిద్దలూరు.

మహబూబ్‌నగర్: మహబూబ్‌నగర్, జెడ్చర్ల, షాద్‌నగర్, కల్వకుర్తి, అమరాగిరి.

నల్గొండ: మునుగోడు, నక్రేకల్, మార్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, మిర్యాలగూడ, పెద్దపూర, దేవరకొండ.

ఖమ్మం: ఖమ్మం, తిరుమలాయపాలెం, కల్లూరు, ఎల్లెందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, బూర్గంపాడు, భద్రాచలం.

వరంగల్లు: మహబూబాబాద్, నరసంపేట, హనుమకొండ, పరకాల, జనగాం, నర్సంపేట.

మెదక్: సిద్దిపేట.

నిజామాబాద్: నిజామాబాద్, కామారెడ్డి, దోనకొండ.

కరీంనగర్: సిరిసిల్ల, కరీంనగర్, సుల్తానాబాద్, పెద్దపల్లి, మంథని, హుజూరాబాద్.

'గవర్నర్ తెలుగులో ప్రసంగించాలి'

ఇరుపురు ఎం. ఎల్. సి. ల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16— రాష్ట్ర శాసనసభల సంయుక్త సమావేశంలో తెలుగులో ప్రసంగించవలసిందని శాసనమండలి సభ్యులు శ్రీయుతులు వి. పి. రాఘవాచారి పి. రామప్రహ్మం గవర్నర్ శ్రీ ఓంప్రకాష్ చోప్రాకి విజ్ఞప్తిచేశారు.

ప్రసంగాన్ని దేవనాగరి లిపిలో వ్రాసుకొని గవర్నర్ తెలుగులో చదవవచ్చునని వారు ఒక ప్రకటనలో సూచించారు.

పుదుచ్చేరి, కోయంబత్తూరు సీట్ల కేటాయింపు

కాంగ్రెసు, సంస్థా కాంగ్రెసు మధ్య ఒప్పందం

మద్రాసు, జనవరి 16— పుదుచ్చేరి కోయంబత్తూరు సీట్ల విషయంలో కాంగ్రెసు, సంస్థాకాంగ్రెసు మధ్య సీట్ల కేటాయింపుపై ఒప్పందం కుదిరింది

వచ్చే నెల 24 వ తేదీన ఎన్నికలు జరుగుతాయి

సంస్థా కాంగ్రెసు నాయకులు శ్రీ రెడ్డి రామారావు, కాంగ్రెసు కార్యదర్శి శ్రీమతి సరగతం చంద్రశేఖర్‌ల మధ్య నేడు గంటన్నర పేపు జరిగిన చర్చలలో ఒప్పందం కుదిరింది.

శ్రీ రామారావు నివాస భవనంలో జరిగిన సంప్రతింపులలో పుదుచ్చేరి కాంగ్రెసు నాయకులు శ్రీ వి వెంకటసుబ్బారెడ్డియార్, శ్రీ పి. షణ్ముగం కూడా పాల్గొన్నారు.

కడప కాల్పులపై దర్యాప్తు సంఘం నివేదిక

త్వరలో అసెంబ్లీకి సమర్పణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15— కడప పోలీస్ కాల్పులపై న్యాయమూర్తి శ్రీ కొండా మారవరెడ్డి కమిషన్ నివేదికను అసెంబ్లీ సమావేశం ప్రారంభమైన తరువాత మూడు, నాలుగు రోజులకు సభముందు వుంచుతారని నే డిక్కడి తెలియచ్చింది.

కమిషన్ తన నివేదికలో జిల్లా అధికారులు పొరపాటుచేసినట్టు కేంద్ర రిజర్వు పోలీసులు వ్యాయాలు జేశారు. 1973 మార్చి 19 వ తేదీన జరిగిన కాల్పులలో నలుగురు మరణించారు.

ఈ సంఘటనలలో బాధ్యులైన సి. ఆర్. పి ఉద్యోగులపై అగిన చర్యలను కేంద్ర హోం శాఖను కోరినట్టు తెలుస్తున్నది

తమ పొరపాట్లను గురించి పశ్చాత్తాపం ఇస్తుకొనవలసిందిగా ప్రభుత్వం అధికారులను ఆదేశించినట్టు తెలుస్తున్నది.

ప్రభుత్వం నివేదికపై గత కొన్ని రోజులను గురించి. ఇక ముందు గైకొనదగిన చర్యల గురించి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శాసనసభలో ప్రకటించగలరని తెలుస్తున్నది.

తమిళనాడు కార్మిక మంత్రి శ్రీ కె రాజారామ్ జనవరి 24 వ తేదీన మద్రాసులో వారం రోజులపాటు నిర్వహించే పొంగల్ పండుగ ఉత్సవాలను ప్రారంభిస్తారు.

పెట్రోల్ సంక్షోభం పరిష్కారానికి తోడ్పాటు

ఇండియాకు ఇరాన్ మంత్రి హామీ

న్యూఢిల్లీ, జనవరి 15 — ప్రస్తుత పెట్రోల్ సంక్షోభం పరిష్కారానికి ఇండియాకు ఇరాన్ సహాయపడగలదని ఇరాన్ ఆర్థిక మంత్రి హెచ్. అన్సారీ నేడు హామీ ఇచ్చారు.

తమ తదుపరి ఎంబసీల ప్రతినిధులతో ఇరాన్ ఇండియానుంచి దిగుమతులను హెచ్చింపగలదని ఆయన సూచించారు.

కమిషన్ నలభై సమావేశానికి హాజరయ్యే ఇరాన్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన అన్సారీ నేడు వివిధ నాయకులతో చర్చలు జరిపారు ఆయన నేటి ఉదయం విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్‌తో చర్చలు జరిపారు. నేటి మధ్యాహ్నం పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి శ్రీ దాదుభాయ్‌తో, తదుపరి శ్రీ డి. పి. ఉపాధ్యాయతోను సంప్రతింపులు జరిపారు.

నేటి చర్చలలో ఇరాన్ పెట్రోల్ సరఫరాల గురించి. పెట్రోలియం రిఫైనింగ్, పెట్రోల్ కెమికల్స్, ఎరువులకు సంబంధించిన ఇండో—ఇరాన్ ఉమ్మడి ఎత్తకాల గురించి ఎదానంగా ప్రస్తావన జరిగినట్టు తెలుస్తున్నది

ఇండియాలో ఉత్పత్తి అయే వివిధ వస్తువులకు మారకంగా ఇండియాను ఇరాన్ పెట్రోల్ సరఫరా చేసే విషయం చర్చకు వచ్చింది.

పెట్రోల్ సరఫరాలను 28 లక్షల టన్నుల నుంచి 33 లక్షల టన్నులకు హెచ్చించాలని శ్రీ దాదుభా. అన్సారీని కోరినట్టు తెలుస్తున్నది.

ఇరాన్ సహకారంతో. ఇండియాలో బహుళ: మద్రాస్‌లో కొత్త ఎరువుల కర్మాగారం నెలకొల్పే అవకాశం గురించిబాగా ఆయన ప్రస్తావించినట్టు తెలుస్తున్నది

శ్రీ ఉపాధ్యాయతో చర్చలలో రెండు దేశాల మధ్య వాణిజ్యం విస్తరణకు గల అవకాశాలను గురించి మాట్లాడుకున్నట్టు తెలుస్తున్నది

హైదరాబాద్‌లో ఎల్. ఐ. సి. ఉద్యోగుల ప్రదర్శనలు

హైదరాబాద్, జనవరి 16— కొన్ని డివిజన్లలో లాబాటి ప్రకటించిన యాజమాన్యం చర్యకు నిరసనగా ఇక్కడి జీవిత బీమా సంస్థ ఉద్యోగులు నిన్న కూడా లంచ్ సమయంలో ప్రదర్శనలను కొనసాగించారు.

కాపిటలిస్టు అనుకూల విధానాలు

ప్రధాని మార్చుకోవాలని శ్రీ దాంగే హెచ్చరిక

బొంబాయి, జనవరి 16— బొంబాయి సెంట్రల్ విధాన సభకు జరిగిన ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థి విజయంపై కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే వ్యాఖ్యానిస్తూ ఈ ఉపఎన్నిక ఫలితం ఇందిరా గాంధీ పేర్కొంటున్నట్టు అనుకూలమైన విధానాలను స్వీకరించాలని హెచ్చరిక అన్నారు

బుధవారం సందర్భంలో జరిగిన సభలో శ్రీ డాంగే ప్రసంగిస్తూ ప్రధాని తన విధానాలను పునరాలోచించకపోతే కమ్యూనిస్టులకు ఎదురుదెబ్బ అనివార్యమవుతుందని హెచ్చరించారు.

కార్మిక వర్గానికి వ్యతిరేకమైన ఎదురిని తిరిగిన నాయకులు శ్రీ దాంగేకి అనుసరించిన కార్మిక వర్గం పోరాడుతుందని శ్రీ దాంగే హెచ్చరించారు.

సాదత్—కిసింజర్ చర్చలు

రష్యన్ విదేశాంగ మంత్రికి ఈజిప్ట్ సందేశం

అస్వాన్, జనవరి 16— ఎస్కలేషియా సంపూర్ణ విరమణకు అమెరికావిదేశాంగమంత్రి కిసింజర్ జరుపుతున్న కృషిని గురించి ఈజిప్టు ఎన్న రష్యాను తెలియజేసింది. ఈజిప్టు ప్రెసిడెంట్ సాదత్. అమెరికా విదేశాంగ మంత్రి కిసింజర్ మధ్య జరిగిన సంప్రతింపులను గురించికూడా ఈజిప్టు రష్యాకు తెలియజేసింది.

ఈజిప్టు విదేశాంగమంత్రి ఇస్మాయిల్ ఫోమిమీద విదేశాంగమంత్రి గ్రోమికోకు ఒక సందేశంపంపుతూ సాదత్—కిసింజర్ చర్చల వివరాలను తెలిపారు

ప్రస్తుత పశ్చిమాసియా పర్యటన తరువాత అమెరికా విదేశాంగమంత్రి కిసింజర్ మాస్కో సందర్శించే అవకాశం వుంది

కార్మికవర్గ క్రమశిక్షణ

పాటించాలని చైనా సైన్యాధికారులకు ఆదేశం

పీకింగ్, జనవరి 16— ముఖ్యంగా ఒడిలీల విషయంలో పుల్టర్వులను పైవిధులు అమోదించాలని కార్మికవర్గ క్రమశిక్షణను పాటించాలని చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం "పీపుల్స్ డైలీ" నిన్న కోరింది.

ఇటీవల పెట్రోలియం కారులకు పెద్ద ఎత్తున బదిలీచేయాలని కొందరు 20 సంవత్సరాలుగా కూడా ఒకేచోట వున్నారు. చర్చలతో విమర్శం లేకుండా బదిలీ ఉత్తర్వులను ఆమోదించవలసిందిగా అధికారులను "పీపుల్స్ డైలీ" ఒక వ్యాసంలో కోరింది.

వాషింగ్టన్‌లో పెట్రోల్ మహాసభ

పాల్గొనడానికి యూరప్ ఉమ్మడి మార్కెట్ దేశాల సమ్మతి

బ్రస్సెల్స్, జనవరి 16— వచ్చే నెల 11 వ తేదీన వాషింగ్టన్‌లో పెట్రోల్ వినియోగ దేశాల మహాసభకు హాజరుకావడానికి యూరప్ ఉమ్మడి మార్కెట్ దేశాలు అంగీకరించాయి.

ఈ సమావేశానికి హాజరుకావలసిందిగా ప్రెసిడెంట్ నిక్సన్ ఆహ్వానించారు. యూరప్ ఉమ్మడి మార్కెట్ దేశాల తరపున మంత్రిమండలి అధ్యక్షుని పంపాలని నిర్ణయించారు.

అహ్మదాబాద్‌లో బాష్పవాయు ప్రయోగం

అహ్మదాబాద్, జనవరి 15— మణినగర్ ప్రాంతంలో ఆహారధాన్యం దుకాణంపై దాడిచేసి, రాళ్ళురువ్వుతున్న ప్రదర్శకులను చెదరగొట్టే నిమిత్తం పోలీసులు గోడు బాష్పవాయు ప్రయోగం చేశారు.

ఆహారధాన్యాల కొనుగోలు చేయడానికి దుకాణందగ్గర చేరిన సుమారు ఎనిమిది వందల మంది. కిల్లలు లేక ధాన్యం దొరకనందున, దొరన్యానికి నీళ్ళవచ్చారని తెలుస్తున్నది. రాజ్య రివిన్యు సంఘటనలో ఒక స్త్రీకి గాయాలు తగిలినవి.

జీవనోద్యమం

గనుల పరిశ్రమపట్ల ప్రభుత్వ నిరుత్సాహ వైఖరి

రాయలసీమలో అనేక వందలు అవారంగా వున్నాయి. అయితే, ప్రభుత్వం పట్టాలలోని అడ్డంకుల వల్ల గనుల పరిశ్రమ క్షీణించిపోతున్నది ప్రభుత్వం ఆర్థికంగా కాని, సాంకేతికంగా కాని సహాయం చేయటంలేదు.

గనులపై రాయలు, అద్దెలు సంవత్సరానికి ఒకసారి లేదా ఆదునెలల కొకసారి చెల్లించవలసి వుంటుంది. కాని రిసిప్టు కాళాలు ముఖ్యంగా కర్నూలు జిల్లాలోని రిసిప్టు అధికారులు ఈ సొమ్మును ముందుగానే చెల్లించమని వత్తిడి చేస్తున్నారు.

ఖనిజాలను సైల్వేల ద్వారా తరలించడాన

మినిస్టరీ ఆఫ్ హోమ్ అఫైర్స్, న్యూఢిల్లీ

సబ్-ఇన్‌స్పెక్టర్ల రిక్రూట్‌మెంట్

అర్హత: గుర్తింపుపొందిన చోట లేక విదేశీయ లేక తత్సమానమైన విశ్వవిద్యాలయమునుండి బాచిలర్ డిగ్రీ. ఎక్కువ అర్హతలున్న అభ్యర్థులు తమ తమ కళాశాలలో లేదా విశ్వవిద్యాలయములలో స్పోర్ట్స్/గేమ్స్/ఎన్‌సిసిలలో చక్కటి శ్రేణి పొందుచున్న అభ్యర్థులు రిక్రిలో గణనీయమైన కృషి చేసిన అభ్యర్థులు, నేపాల్/టిబెట్/భూటాన్/శిక్కిం ధామలలో ప్రాపీణ్యమున్న అభ్యర్థులు మరియు షెడ్యూల్డు కులాలు లేదా షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులకు ప్రాముఖ్యత ఇవ్వబడును.

అభ్యర్థులకు అంగము బాగుగా తెలిసి వుండవలెను. ప్రాథమిక పరీక్షనంతరం గుర్తింపబడిన స్థాయికి చేరుచున్న అభ్యర్థులు మాత్రమే వివిధ ఎడిషనులలోవున్న భాషేతర అడుగబడి, 1974. మార్చిలో జరుగు వ్రాత పరీక్షకు పిలవబడుదురు. వయస్సు: 1-10-1974 కు 20-25 సంవత్సరాల మధ్య వుండవలెను.

(షెడ్యూల్డు కులములు లేదా తెగలకు చెందిన అభ్యర్థుల అధిక వయోపరిమితి వడలింపబడును)

జీతం స్కేలు: రు 210-10-290-15-320-EB-మూమూలు ఎలవెన్సులు

(మూడవ వేతన సిఫారసు సమయం మారినల తనుగుణంగా రివైజ్ చేయబడును)

పరీక్షకు అభ్యర్థుల సంఖ్య సమసరించి అన్ని రాష్ట్ర రాజధానులలోను మరియు బొంబాయ్. అలహాబాద్. అమృతసర్. కాలికట్. ఢిల్లీ. డిబ్రుగర్హ. గౌహతి. ఇంఫాల్. జమ్ము. జంషెడ్‌పూర్. కలిమ్‌పాంగ్. లేహ్. మోరోకోయంగ్. నెల్లిటాన్. నాగపూర్ పనాజి. షిలాంగ్. సిలిగురి. సిల్చర్. సిమ్లా. తేజ్‌పూర్. వారణాసి. మరియు విజయవాడలలో కూడా వ్రాత పరీక్ష జరుపబడును. వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు తదుపరి వారికి తెలియజేయబడు రిజిస్టర్ చెంబర్సులో ఇంటర్వ్యూ చేయబడుదురు షెడ్యూల్డు కులము లేదా తెగకు సంబంధించిన వారికి తప్ప ఇంటర్వ్యూకు పిలవబడే మరి ఇతర అభ్యర్థులకు ప్రయాణము మరియు ఇతర బత్తులు ఇవ్వబడవు షెడ్యూలు కులము లేదా తెగల అభ్యర్థులకు వారి స్థానము మంచి వారికి అతి చేరువలో ఉన్న కేంద్రమునకు మూడవ తరగతి రైల్వే ఛార్జీ మాత్రం రూల్సు ప్రకారం ఇవ్వబడును. ఈ ఉద్యోగములు శాశ్వతములు అయితే నిరవధికముగా కొనసాగింపబడవచ్చును. ఎన్నికైన అభ్యర్థులు భారతదేశములో ఎక్కడికైనను వియమించ బడెదరు. రూల్సు సమసరించి షెడ్యూల్డు కులము లేదా తెగ అభ్యర్థులకు రిజర్వేషన్ ఉండును. ఈ క్రింద చెప్పబడిన విధముగా తయారు చేసిన దరఖాస్తులను మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ వారికి 1974. జనవరి 31 లోపు పంపవలెను.

దరఖాస్తు మరియు దరఖాస్తుపంపు కవరు ఎగువ ప్రక్కపైన "సబ్-ఇన్‌స్పెక్టరు ఉద్యోగమునకు దరఖాస్తు" అని వ్రాసి పంపవలెను. దరఖాస్తుకుడి ప్రక్క పైన అభ్యర్థి ఏ కేంద్రంలో పరీక్షకు హాజరుకాగోరేదీ వ్రాయవలెను. పూర్తి వివరములతో కూడిన లేక చెప్పబడిన అభ్యర్థి తేదీలోపు అందని దరఖాస్తులు తిరస్కరింపబడును అభ్యర్థులు విచారణకై ఉత్తరములు వ్రాయుట నిషేధింపబడినది 1974 మార్చి 1వ లోపు కాల్ లెటర్స్ రాని అభ్యర్థులు కాదు పరీక్షకు ఎన్నిక కాబడలేదని తెలుసుకోవచ్చును.

దరఖాస్తు

పరీక్షకు ఎన్నుకొనే కేంద్రము.....

సబ్-ఇన్‌స్పెక్టరు ఉద్యోగమునకు

దరఖాస్తు

1 పూర్తి పేరు (పిడి అక్షరములలో)
2 తండ్రిగారి పేరు.
3 పూర్తి చిరునామా (పిడి అక్షరములతో)
4 పుట్టినతేదీ మరియు 1-10-74నకు ఉమ్మ వయస్సు
5 (i) విద్యార్హతలు: (మెట్రిక్యులేషన్ లేదా హయ్యర్ సెకండరీ ఎగ్జామినేషన్ లాన)
ఉత్తీర్ణులైన పరీక్ష
పేపర్
మార్కులు సరాసరి మరియు
డివిజన్/గ్రేడ్
ఉత్తీర్ణులైన సంవత్సరం
రిజిస్ట్రేషన్

(ఆనర్స్ డిగ్రీ అభ్యర్థులు ఎడిషనల్ పత్రాన్ని తీసుకొని లేదా మార్కులు సరాసరి వల్ల డిగ్రీ పట్టినది తెలియజేయవలెను. లేదా. యూనివర్శిటీలనుంచి వచ్చిన మార్కుల షీట్లను (గ్రూప్‌వారీగానివి) పంపించవలెను. ఈ కాపీలు అభ్యర్థులకు వచ్చిన మీ తుది మార్కులు. వివిధ సబ్జెక్టులలో వచ్చిన మార్కులు. ఏ తరగతి పట్టాలో తెలియజేయవలెను. పట్టభద్రులు తమ తమ డిగ్రీలను కూడా కాపీ తీయించి పంపించవలెను.

(ii) పోస్టుగ్రాడ్యుయేట్ రిసెర్చి వివరాలు.

6. అడిగిన అడుగు. అందులో పూర్తి చేసిన స్థాయిలు. 1. కాలేజీ లేదా యూనివర్శిటీ ప్రెసిడెంట్ లేదా ఉంటే-ఆ వివరాలు.

7. యు. టి సి./ఎన్. సి. సి పరీక్షలు మరియు వర్తి పరీక్షలు అంటే "సి" సర్టిఫికెట్/ "బి" సర్టిఫికెట్/ "ఎ" సర్టిఫికెట్ మొదలగునవి.

8. పైపు షూటింగ్ గురించి.

9 స్పోర్ట్సులో పూర్వపు అనుభవం ఏమైనా ఉంటే.

10 సోషల్ వర్కు.

11. గుర్తింపబడిన మోటారింగ్ ఇన్స్టిట్యూట్ కోర్సు పూర్తిచేసి ఉంటే దాని వివరాలు లేదా ముఖ్యమైన మోటారింగ్ ఎక్స్‌పిడిషన్‌లో పాల్గొంటే ఉంటే దాని వివరాలు.

12. విదేశీ భాషల్లో ప్రావీణ్యం- తత్సంబంధమైన ఉత్తీర్ణులైన పరీక్షల వివరాలు మరియు స్థాయి

13 కాలేజీ/యూనివర్శిటీలో డిబేట్సు, ఎన్సౌంటింగ్‌లో పాల్గొన్న డిసిప్లిన్. లేదా కాలేజీ మేగజిన్ ఎడిటర్‌గా పాల్గొన్న డిసిప్లిన్.

14. ఎ. హిందీభాష. బి. తెలిసివున్న ఇతర భారతీయ భాషలు. మరియు వాటిలో ఉత్తీర్ణులయిన పరీక్షలు.

15. షెడ్యూల్డు కుల/తెగలకు చెంది ఉంటే కుల/తెగ-పేరు. ఆ మేరకు ఉన్నట్లయితే కాలం కలెక్టర్. డిప్యూటీ కమిషనర్ మొ॥ వారి నుంచి పొందిన సర్టిఫికెట్ రాసి జతపరచి పంపవలెను.

16 ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజి పేరు. మరియు రిజిస్ట్రేషన్ నెంబరు.

17. దరఖాస్తుదారు సంతకం.

N.B: దరఖాస్తులో ఉదహరించిన విద్యార్హతలు. మరియు అన్ని తమకు వ్యక్తిగతంగా సర్టిఫికెట్ కాపీలను దరఖాస్తులకు జతపర్చవలెను. అయితే ఈ కాపీలు దరఖాస్తుదారుకు తిరిగి పంపించబడవు. అభ్యర్థులు ఇంటర్వ్యూకు పిలవబడినప్పుడు తమ తమ సర్టిఫికెట్లు తీసుకొని రావలెను.

davp 561(62)73.

ఐక్యమత్యమే మహాబలం

ఏకాదశిలో పండిరపించి అంగీకరించిన అది అక్కడే అప్పుడే వాక్యమైనవి తలంపు నీ మనస్సు చెప్పుచున్నదా తట్టిందా...?

ఈచిత్రపత్రులకు పిబి. 1588 సికింద్రాబాద్-500003

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

టోకు ద్వారా బిర్రింగు డ్రాయింగ్ కొన్నది. వివరములకు దాట్సు నెం. 115 c/o "ఆంధ్రజ్యోతి", విజయవాడ-10.

వేలం నోటీసు

పిరంగిపురం పంచాయతీ సమితి.

గుంటూరు జిల్లా పర్చూరు (తాలూకా) పిరంగిపురం పంచాయతీ సమితి ఏరియాలోని పెదమక్కెన గ్రామ పంచాయతీ శివారు గల్నెపూడి గ్రామ ఊరచెరువులోని పుమారు 120 తుమ్మచెట్లు. పుమారు రు. 5000/- విలువకలవి కొట్టుకొనుటకు తి. 20-1-1974 సాయంకాలము 3-00 గం. లకు పెదమక్కెన గ్రామ పంచాయతీ కార్యాలయమువద్ద శ్రీ పిరంగిపురం బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గారిచే బహిరంగముగా వేలము వేయబడును. సదరుపాటలో వాలానువాటు రు. 500/- డిపాజిట్ చెల్లించవలయును. వేలము షరతులు ఆఫీసు పనిచేయు వేళలయందు కనుగొనవచ్చును.

(సం) వి. కోటేశ్వరరావు,
బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు.
పిరంగిపురం.

ప్రకటన

ఎం. No. A1-4434/73

పొన్నూరు పురపాలక సంఘము
1965 సం॥ ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టమునందలి సెక్షను 81 (2) ననుసరించి ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయుచు మనగా 1920 సం॥ము ప్రాథమిక విద్యా చట్టముక్రింద ప్రస్తుతము అమలు పన్నును పన్నుక్రింద ఉన్న పన్నులకు అదనముగా విధించబడుచున్న విద్యా పన్నును భవనములపైనను, ఖాళీ స్థలములపైనను ప్రస్తుతము రేటును సవరించి తి. 1-4-1974నుండి ఈ దిగువ షెడ్యూలులో పేర్కొనిన రీతిగా పెంచుదల చేయుటకు తేదీ 29-12-1973 నెం. 284 గల తీర్మానములో పొన్నూరు పురపాలక సంఘమువారు ప్రతిపాదించియున్నారు. సదరు ప్రతిపాదనపై అభ్యంతరము లున్న యెడల ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 30 దినముల లోపుగా పురపాలక సంఘము వారి అధ్యక్షుని నిమిత్తము, వారి కార్యాలయమునకు చేరులాగున దాఖలు చేసుకొనవచ్చుననియు మరియు గడువు లోపుగా చేరని అభ్యంతరములు పరిశీలించబడవనియును యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు

ఆస్తి పన్నుకు అదనముగా తి 1-4-74 నుండి అర్థ సం॥నకు నూటికి విధించబడు విద్యా పన్ను రేటు.

1. వివరణ- భవనములపైనను మరియు అద్దెకు ఇవ్వబడిన స్థలములపైనను ఎన్ము
ప్రస్తుతము ఆస్తిపన్ను 12½%
1-4-74 తేదీ నుండి అర్థ సం॥నకు విధించబడు విద్యాపన్ను రేటు. సంవత్సరపు అద్దె విలువపై 2½%

2. వివరణ- స్వంతదారునిచే ఉపయోగింపబడు లేక అధీనములోనున్న ఖాళీ స్థలములపై పన్ను.
ప్రస్తుతము ఆస్తి పన్ను 12½%
1-4-74 తేదీ నుండి అర్థ సం॥నకు విధించబడు విద్యాపన్ను రేటు. ఖాళీ స్థలము యొక్క మూలధనపు విలువలో 1%

మునిసిపల్ ఆఫీసు పొన్నూరు
తి. 8-1-74

కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు, పొన్నూరు మునిసిపాలిటీ

సౌత్ ఈస్టర్న్ రైల్వే

టెండరు నోటీసు

గౌరవేపట్న ఇన్సినల్ యార్డులు సంబంధించి, లోడింగ్ యార్డు సెక్షన్ I-A లో బ్లాకులు 7710 నుంచి 7579.5 వరకు గుడ్డి మరియుటకు పిలవబడిన టెండర్లు (టెండర్ నోటీసు నెం. 10/BC/DCE/WAT/74) కొరకు పిలువబడినవి.

పనిమారుగా పనియొక్క విలువ రు. 2 70 000 ఎర్నెస్టుమనీ/ మరియు ధరావత్తు సొమ్ము... రు. 6.975.

టెండర్లు క్రింద చెప్పబడిన కార్యాలయములో తి. 5-2-1974 న మధ్యాహ్నం 3-00 గంటవరకు తీసుకొనబడి. అదేరోజు మధ్యాహ్నం గం॥ 3-30 నిముషములకు తెరవబడును.

టెండరు దరఖాస్తు ఫారములు ఈ క్రింది తెలుపబడిన కార్యాలయము నుండి 5-2-74 లోపు ఆఫీసు పనిచేయు ఏ రోజునైనను మధ్యాహ్నం 1 గం॥ వరకూ పొందవచ్చును. అయితే రైల్వే డివిజన్ పే మాస్టరు. వాల్తేరు. ఆర్. ఎస్. వారిపేర (వారను చేయబడినది) డిపాజిట్లు 10 రూపాయలు స్వయముగా గాని. పనియార్డరు ద్వారాగాని పంపిన రసీదు పంపించుటగనే టెండరు దరఖాస్తు పొందగలరు.

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్
(కన్‌స్ట్రక్షన్). వాల్తేరు.

శ్రీ కాళహస్తి మునిసిపాలిటీ

నోటిఫికేషన్

1965 సం॥పు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టమునందలి సెక్షను 81 (2) ననుసరించి ప్రకటన

1965 సం॥పు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం నందలి సెక్షను 81 (2) ననుసరించి మరియు 1920 సం॥పు ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) ప్రాథమిక విద్యాశాసనపు చట్టంలోని సెక్షను 35 ననుసరించి ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా తే 31-12-1973 ది నెం. 202 నందుల శ్రీ కాళహస్తి పురపాలక సంఘము వారి తీర్మానములో తే 1-4-1974 ది నుండి శ్రీ కాళహస్తి పురపాలకసంఘ పరిహద్దులలోగల అన్ని భవనములపై విధింపబడు విద్యాపన్నును ఈ దిగువ నమోదు కాబడిన రేట్ల ప్రకారం విధించుటకుగాను నిర్ణయించినది. ఈ విషయమై నిర్ణయించిన రేట్ల ఎకారము విద్యాపన్ను విధించు విషయములో ఏదైనా ఆక్షేపణలుగాని, సలహాలుగాని ప్రస్తుత ప్రకటన తేదీనుండి 30 దినముల లోపల వ్రాతపూర్వకముగా శ్రీ కాళహస్తి మునిసిపల్ కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసరుగారికి దాఖలు చేసికొనవచ్చును, సలహాలు లేనియెడల అందని ఆక్షేపణలుగాని.

విద్యాపన్ను రేట్లు

వ నెం.	ఆస్తి వివరములు	ప్రస్తుతము అమలులో వున్న విద్యాపన్ను	1-4-1974 తేదీ నుండి అమలులోనికి వచ్చు విద్యాపన్ను
1.	అద్దె విలువపై విధించు సందర్భములో భవనములు మరియు భవనములకు అనుకొనియున్న స్థలములపై	అర్థ సంవత్సరమునకు ఆస్తిపన్నుపై 12½ శాతము	సంవత్సరపు అద్దెలు వచ్చే సంవత్సరమునకు (అర్థ సంవత్సరమునకు 2½ శాతము)

వ్యవసాయమునకు మాత్రమే ఉపయోగించు భూములపైన మరియు ఖాళీ స్థలములపైన విధించు విద్యాపన్ను విషయములో మార్పులేదు

శ్రీ కాళహస్తి మునిసిపాలిటీ,
తేదీ: 11 1-1974

(సం) వి. రామచంద్రరావు,
కమిషనర్ & స్పెషల్ ఆఫీసరు.

అన్ని రంగాలలో మహిళల ముందంజ

శ్రీమతి లక్ష్మీదేవి విజ్ఞప్తి

గుంటూరు. జనవరి 16— ఆంధ్రప్రదేశ్ శ్రీ. శిక్షణశాఖ మంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవికి ఆంధ్రప్రదేశ్ మహిళా సైన్సు కాంగ్రెస్ కార్యాలయంలో ఇటీవల సన్మానం జరిగింది.

శ్రీ దాసరి ప్రసాదరావు సన్మానపత్రికను లక్ష్యపెట్టి పఠించారు. శ్రీ అందాటి సుందరరావు సన్మాన పత్రం సమర్పించారు. శ్రీ కొండమూరి జోసెఫ్ మంత్రికి స్వాగతం ఎలిగారు.

మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి సన్మానానికి కృతజ్ఞత తెలియజేస్తూ, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, దరిద్రవర్గాల స్త్రీలు మహిళా సమాజాలలో ఎక్కువగా చేరాలని కోరారు. గ్రామాలలో విద్య, వైద్య సదుపాయాల కల్పనకు, శిశువులకు పౌష్టిక పోషణ కల్పించడానికి ప్రయత్నిస్తామని మంత్రి వాగ్దానం చేశారు.

కాసనసభ్యురాలు శ్రీమతి విజయరామరాజం, శ్రీ దేవు సుబ్బారెడ్డి మున్నగువారు ప్రసంగించారు.

శ్రీకాశవాణి

శుక్రవారం, జనవరి 18

విజయవాడ

ఉ॥ 11-15 ఉషారాణి బృందం నాటిక. రచన ఎం. రాజారాజేశ్వరీదేవి 12-05 మహమ్మద్ ఖాదిరుసాహెబ్ క్లారినెట్ 1-30 తదుపరి మండలి కడంబ కార్యక్రమం సమర్పణ. పువిలి వట్టం కృష్ణానగర్ మహిళామండలి వారు 5-30 క్లారినెట్ 7-15 వేసవిలో పంటపోషణ: సంరక్షణ 7-45 విజ్ఞానవిశేషాలు 8-10 శ్రీ మూపవుపాటు మరుపడుమడు రచన సంగీతం రజని. పాడినవారు: వోలేటి 9-15 చిత్రతరంగిణి

హైదరాబాద్ — ఎ

ఉ॥ 8-20 ఎం. వెంకటరావు: వీణ పు॥ 12-05 జానపదంగేయం విన్నర్స్ సా॥ 6-30 ఎన్నిహద్దులెరిగినా సమాజంవ్యవస్థనున్నంతవరకు మనుగడం పుంటుంది. ప్రసంగం 8-00 నడుస్తున్న చరిత్ర జి.ఎస్ వరదాచారి 8-45 జాక్‌పాట్ జగన్నాథం: నాటిక రచన: కాళ్యప్ 9-15 సంగీత సాహిత్య సారభం

సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయము, పి. డబ్ల్యు. డి. అనంతపూర్ సర్కిల్, అనంతపూర్.

నెం: 1 M తి. 1-1-74

చిట్ టెండరు నోటీసు

రిజిస్టరయిన 1. 2. మరియు 3 వ తరగతి కాంట్రాక్టర్లనుండి సూపరింటెండింగ్ ఇంజనీర్. పి.డబ్ల్యు డి. 'ఇరిగేషన్ బ్రాంచి) పి.డబ్ల్యు డి. అనంతపూర్ సర్కిల్. అనంతపూర్ వారిచే పిలువబడిన టెండర్లు కోరబడుచున్నవి ఈ టెండర్లు పైన చెప్పిన ఆఫీసులో 31-1-1974 మధ్యాహ్నం 3-00 గంటలవరకు తీసుకొనబడును.

క్ర. నెం.	పని పేరు	ఎర్నెస్టు మనీ డిపాజిట్టు	పూర్తి చేయు కాలము	కాంట్రాక్టు ఫారము
1.	అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా B.T. ప్రాజెక్టు ఏరియాలో రంగచేడి సమీపమున పూర్తయిన లయబల్ రోడ్డు వేయుటకు	రు. 6,500/- (ఆరువేల అయిదు వందలు)	9 నెలలు	యల్ యస్

2. దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేదీ 15-1-74 వరకు.
3. టెండరు ఎత్తములు ఈ కార్యాలయమందు ఎంచుట. తేదీ 17-1-74 నుంచి 28-1-74 వరకు.
4. (ఎ) టెండరు బరీదు (ఎట్టి పరిస్థితిలోను వాపసు ఇవ్వబడదు) { (1) టెండరు షెడ్యూలు బరీదు రు. 30/- ఖజానాకు "W. III అదర్ రెవిన్యూస్" వారిపేర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు.డి. అనంతపూర్ డివిజన్. అనంతపూర్ వారికి జమ చలాన 2) ఖజానా రు 0-70 లాంటి పైనల్ మాత్రమే) "XII A. జనరల్ సర్వీసెస్"

టెండరు షెడ్యూలు కొరకు పెట్టు అభ్యర్థనలోబాటు పైన తెలియుపర్చిన కాంట్రాక్టర్ క్లాసు ప్రూఫ్ రిజిస్ట్రేషన్‌లోను జతపర్చ వలెను

షెడ్యూలు ఈ కార్యాలయము నుంచి నడుంగాగాని లేదా అనుమతి పొందిన వారి ఏజెంట్ల ద్వారాగాని పొందవచ్చును. పోస్టు ద్వారా పొందగోరువారు పోస్టేజి బిల్లులగాను రూ. 4/- (నాలుగు రూపాయలు) చెల్లించవలెను. దీనిని టెండరు షెడ్యూలు బరీదులో చేర్చలేదు.

(సం) పి. వి. కృష్ణారావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు. పి.డబ్ల్యు.డి. అనంతపురం సర్కిల్ అనంతపురం.

టెండరు నోటీసు

పూడ్చుగాదావరిజిల్లా అన్నవరంలో వెంచేసియున్న శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానమునకు 1-2-74 నుండి 31-3-75 వరకు సుమారు 50 వేల తులసాకుల కట్టలు సప్లయి చేయుటకు సీల్డుపేసిన టెండర్లు కోరబడుచున్నవి

షరతులు

1. తులసాకులు ప్రతములకు కావలసిన పెద్ద సైజుతో కట్ట 1 కి 100 ఆకులు పుండవలయును. 100 ఆకులుగల 100 కట్టలరేటు టెండరులో తెలియపరిచవలెను.

2. టెండర్లు దేవస్థానము ఆఫీసునకు 25-1-74 తేదీ మధ్యాహ్నము 2-00 గంటలలోగా చేరవలెను. అదేరోజున మూడు గంటలకు పాల్గొనే టెండరుదార్ల సమక్షములో తెరవబడును

3. ప్రతి టెండరుదారు ప్రతి టెండరుతో రు500/-లు ధరావత్తు చెల్లించవలసియుండి జతపర్చవలెను.

4. టెండరుదారు తమ పాల్సీని 73-74 సంవత్సరమునకు రు. 5000/- లు తక్కువ కాకుండా తెలియపరచు తాలూకా తహసిల్‌దారు వద్ద పంచిగాని.

5. ఏ టెండరునైనను అంగీకరించుటకుగాని, నిరాకరించుటకుగాని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి అధికారము కలదు.

6. మిగతా షరతులు దేవస్థానము ఆఫీసులోను పనిచేయు కాలములు తెలుసుకొనవచ్చును.

(సం) పి. వెంకటరంగం,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

పాలకొలు పురపాలక సంఘము

ప్రకటన

1965 వ సంవత్సరము ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టములోని 81 (2) సెక్షనుక్రింద పాలకొల్లు పురపాలక సంఘమువారిచే చేయబడిన ప్రకటన

ఇందుమూలముగా పాలకొల్లు పురపాలక పరిహద్దులలో నివసించు ప్రజలకు తెలియజేయునది ఏమనగా 1965 సంవత్సరం ఆంధ్ర ప్రదేశ్ పురపాలక సంఘముల చట్టము లోని 81 (2)వ సెక్షను అనుసరించి పాలకొల్లు పురపాలక సంఘమువారు ది. 22-12-73 తేదీనాల 341 తీర్మానములో 1965 సం॥రం ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘ చట్టములోని 109 వ సెక్షను మరియు జి. ఓ. ఎం. ఎస్ నెం. 860 యం. ఏ.. ది 10-11-71 తేదీల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పుత్తరపు ననుసరించి ఈ క్రింది విధముగా ఇంటి పన్ను మరియు వాహనములపై సంవత్సరమునకు పన్ను ది. 1-4-1974 నుంచి విధించుటకు తీర్మానించియున్నారు. సదరు పన్నులు విధించుటలో ఆక్షేపణలుగాని, అభ్యంతరములుగాని ఏవైనా వున్నయెడల ఈ నోటీసు కేవను ప్రచురణ దిన తేదీ లగాయతూ 30 దినములలో వ్రాతమూలముగా ఈ పురపాలక సంఘ కమీషనరుకు మరియు స్పెషల్ ఆఫీసరుగారికి దాఖలు చేసుకొనవలయును. సకాలములో [illegible] ఆక్షేపణలుగాని అభ్యంతరములుగాని విచారింపబడవు.

వ నెం	వాహనములు మరియు జంతువులు	ప్రస్తుత మున్న పన్ను	ఒక్కొక్కదానికి సంవత్సరమునకు ది. 1-4-1974 నుండి విధించ తలపు పన్ను
1	స్త్రీ లంగోలగాని లేక స్ప్రింగువలె ఉపయోగపడే ఇంకా ఉపకరణములతో నిర్మింపబడి, ఒకటిగాని అంతకుమించిగాని జంతువులచే లాగబడు 4 చక్రముల వాహనము	రు. 30/-	రు. అద్దె 50/-
2.	సైకిలు రిక్షా 1 కి	8/-	అద్దెకు 12/-
3	పిల్లల పెరాంబులేటరు కానిట్టిదియా స్ప్రింగులతోగాని స్ప్రింగువలె ఉపయోగపడే ఇతర ఎరికరములతో నిడువబడే ఇతర వాహనములు	6/-	అద్దె 8/-
4	ప్రతి ఒక పైకిలునకు	4/-	అద్దె 6/-

గమనిక: పై అయిటములు మినహా ఇదివరలో ప్రచురించిన నోటిఫికేషనులోని ఇతర అయిటములు ఎట్టి మార్పులేదు.

(సం) ఎ. సుబ్బారావు,
తేదీ 10-1-1974. కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు

టెండరు నోటీసు

నెంబరు R C. 1420/66/డి.వి /పి 4 Dt 31-12 73

ఈ దిగువ పదహారింటిని పరికి స్థిరం టెండరు కంట్రాక్టు క్రింద (రా) రెవ్యూటెడ్ పరచు నుండియు మరియు క్లాసు (II) కాని అంతకు పైబడ్డ క్లాసులో కాని రిజిస్టరు కాబడిన రిజిష్టరు కంట్రాక్టర్ల వద్ద నుండి సూపరింటెండింగు ఇంజనీరు (పి.హెచ్.) విశాఖపట్నంవారిచే తేదీ 16-2-74 సాయంత్రము 3-30 గంటల వరకు తీసుకొనబడి అదే రోజు సాయంత్రము 4.00 గంటలకు హాజరుకాబడిన టెండరుదారుల సమక్షమున సూపరింటెండింగు ఇంజనీరు (పి.హెచ్) విశాఖపట్నం వారిచేగాని వారి అసిస్టెంటువారిచేగాని తెరువబడును.

క్ర. నెం.	పని పేరు	ధరావత్తు సొమ్ము ప్రొవిజనల్ డిపాజిట్	ధరావత్తు సొమ్ము డ్యాంటు గ్యాంటీ	షెడ్యూల్ బరీదు	టెండరు షెడ్యూలు అమ్మకము నకు అయిన తేదీ	టెండరు షెడ్యూలు స్వీకరించు కొనుట దాకు చేర వలసిన తేదీ	టెండరు చేరవలసిన కనుబడిన తేదీ	పని పూర్తి చేయు కాలము
1	2	3	4	5	6	7	8	9
1.	విజయనగరము మంచినీటి పథకపు అభివృద్ధి పథకము క్రింద (స్టేజి-I) రెండు 10'-0" అడుగుల లోపల వ్యాసముకలిగి 19'0" అడుగులు బయటవ్యాసము కలిగిన ఇన్‌పిల్ట్రేషన్ బావుకట్టి దించుటకున్ను మరియు ఇన్‌పిల్ట్రేషను బావు మధ్యన 300" అడుగుల పొడవు కలిగిన ఇన్‌పిల్ట్రేషన్ గ్యాలరీ వేయుటకున్ను మరియు ఇన్‌పిల్ట్రేషన్ కమ్-కలెక్టింగ్ వెల్ దండి సర్దు వెల్-కమ్ పంపు హౌజువరకు 65'00" అడుగుల పొడవు కలిగిన ఆర్. సి. సి కనెక్టింగ్ మెయిను వేయుటకున్ను	రు. 1928/- పంపా మీద పంపు ఇచ్చు పనివారు యూనియనులు	రు. పై. 1235/- (పంపా డెంబరం పంపు ఎనిమిది బదురూపాయలు)	రు. పై. 10-38 (పదిరూపాయలు ముప్పై మూడు పైసలు)	22-1-74	13-2-74	16-2-74	3 (మూడు నెలలు)

టెండరు షెడ్యూల్సు దాఖలుపెట్టు ఈ దిగువ సంతకముదారు ఆఫీసునందు పెట్టుదురుగాక లేదా అందుపైనగాని పనిచేయు చేయుటకు రిజిష్టర్డు కంట్రాక్టర్లు మరియు రిజిష్టరు రెవ్యూటెడ్ పరచు నుండియు మాత్రమే ఈ పనికి టెండరు వేయుటకు అర్హులు ఇంతకుపూర్వము టి. ఓ. నెంబరు 1077 పి. డబ్ల్యు. డి. తేదీ 10-7-1967 ప్రకారం గడువు చేయుటకని దయచేసి ఈ రిజిస్ట్రేషను ఫీజు చెల్లించి ఈ సమయము లోపలని సమాచారం చేయించుకొనవలెను. రిజిస్ట్రేషన్ కొరకు పంపు అప్లికేషనుకు జతపరచవలయును లేనిచో టెండరు షెడ్యూలు స్వీకరించుట జరుగదు. టెండరు షెడ్యూలు స్వీకరించుకొన్నట్లు జమచేసిన డబ్బు ఎట్టి పరిస్థితిలోను తిరిగి ఇవ్వబడదు.

(సం) డి. లక్ష్మయ్య,
సూపరింటెండింగు ఇంజనీరు ఇన్‌చార్జి.
పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ సర్కిల్. విశాఖపట్నం-3.

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
చదవండి



నిర్యాణం

స్వర్గీయ మూగంటి రామలింగేశ్వరావుగారి పెద్ద అల్లుడు సుబ్బారావు మమ్ములను, బంధుమిత్రులను, దుఃఖసాగరములో ముంచి 10-1-1974 రాత్రి 13-10లకు తన 39 సంవత్సరములలో మరణించెను. పెద్దకర్మ 20-1-1974 తేదీన స్వగ్రామమయిన గుర్లంధర్లో జరుపబడును.

రక్త: మూగంటి చదువులజగద్మోహిని, భార్య: ఉషాదేవి, కూతురు: విన్నపాలేని నత్యనారాయణ, వినకలండి: మూగంటి కృష్ణారావు బావమరులు: కృష్ణప్రసాద్, జయరావు, రామచంద్రరావు, సురేష్, జగదీష్, రమేష్, సోదరీలు: సుశీల, కృష్ణ, మేనమామ: రామసుందరరావు మరదళ్లు: శాంతి, సుధ, సత్యవతి.

ఆనందము లేనిదే జీవితము లేదు

జీవితానందము అనుభవించలేనివారు మూయెర్క 23 సంవత్సరముల అనుభవముతో తయారు చేసిన మందులను వాడి జీవిత సంపూర్ణ ఆనందము అనుభవించండి. నరముల బలహీనత అమెరికన్ మిషనరీలద్వారా దానుచేయబడును.

డా॥ రాయ్ గుప్త రోగముల నిపారణ నిపుణులు.

రాయ్ మెడికల్ హాల్

గాంధీనగరం - విజయవాడ-3. ఫోన్: 74658

సంప్రదించు వేళలు: ఉ॥ 8-00నుండి రాత్రి 9-30వరకు
[ఆదివారం కూడా ఆస్పత్రి పనిచేయును]

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

డైరీ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్

మిల్క్ పౌడర్ ఫ్యాక్టరీ - విజయవాడ

టెండరు నోటీసు

నిరుపయోగమైన 8 డెడ్‌స్టాక్ వాహనములను అమ్ముటకు, ఈ క్రింది సంతకం దాడుచే సీలువేసిన టెండర్ల కోరబడుచున్నవి. చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, మిల్క్ పౌడర్ ఫ్యాక్టరీ, విజయవాడ వారికి రూ. 5-15లు చెల్లించి టెండరు షెడ్యూల్ పొందవచ్చును.

టెండరు షెడ్యూల్ అమ్ముటకు ఆఖరు తేది 7-2-1974

సీలువేసిన టెండర్లు చేరవలసిన ఆఖరు తేది 14-2-1974 సాయంత్రం 3-30 గంటలవరకు

టెండర్లు తెరవబడు తేదీ 14-2-1974 సాయంత్రం 4-00 గంటలకు

జనరల్ మేనేజర్
మిల్క్ పౌడర్ ఫ్యాక్టరీ, విజయవాడ.

రేపే విడుదల! విజయవాడ: కనకదుర్గ A/c లో

(ఉదయం ఆటతో!)

విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది!

వైజాగ్: గేటీ థియేటర్ A/c లో

(ప్రారంభ చిత్రం)



Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao.



రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్

డాక్టరుబాబు

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి దర్శకత్వం టి. కృష్ణ బాబు B.Sc., సహనిర్మాతలు లక్ష్మీ సంజీవ్ లక్ష్మీ ప్రసాద్ రిలీజ్

రాయలసీమ హక్కుదారులు: విజయ మీనాక్షి కంబైన్స్, మద్రాసు. నెల్లూరు జిల్లా రిలీజ్ విజయనిర్మల పిక్చర్స్, తిరుపతి: తూర్పు గోదావరి జిల్లా రిలీజ్ : శ్రీ వెంకటరమణా పిక్చర్స్, కాకినాడ.

Keep your spirits up...



సోలాన్ నెం.1

గ్యారంటీగా శుద్ధమైన

మాల్ట్ విస్కీ

మోహన్ మీకిన్ బ్రూయిరీస్ లిమిటెడ్ స్థాపితం 1855